నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం
16 అక్టోబరు 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

# జన్మదిన శుభాకాంక్షలు





రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు

శ్రీ శిద్దా రాఘవరావు గారి తనయుడు

యువ పారిశ్రామిక వేత్త, మా డైనమిక్ లీడర్

## శ్రీ శిద్దా సుధీర్ కుమార్ గారికి

హృదయపూర్వక

జన్మదిన శుభాకాంక్షలు



బొమ్మిశెట్టి రవికిరణ్
చీమకుర్తి



నూకల సురేంద్రకుమార్
శ్రీ సత్యసాయి ఎక్స్‌పోర్ట్స్, చీమకుర్తి



చల్లగండ్ల హనుమంతరావు
మయూరీ గ్రానైట్స్, చీమకుర్తి



గ్రంధి శ్రీహరి
ఉమా శంకర్ ఎక్స్‌పోర్ట్స్, చీమకుర్తి

### రూ 50 లక్షల నిధులతో

# సీసీ రోడ్డుకు భూమి పూజ

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రాష్ట్రాన్ని పునర్మించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా ఐలవరం గ్రామానికి విచ్చేసి రూ 50 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఆయన భూమి పూజ చేశారు. ఆనందబాబు మాట్లాడుతూ బాపట్ల-రేపల్లె జాతీయ రహదారి నుండి ఐలవరం గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోలేదన్నారు.ప్రస్తుతం చిన్న వంతెన వద్ద నుండి ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్దనున్న 'మారి'డొంక వరకు రూ 50 లక్షల తో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఆనంద బాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు అభివృద్ధి కుంటుబడి పోయిందన్నారు. రాష్ట్రాన్ని మళ్లీ పునర్నిర్మానం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పల్లె పండుగ కార్యక్రమాలు పండుగ వాతావరణం లో నిర్వహిస్తున్న ఈ అభివృద్ధి పనులు పూర్తి చేసి ఇదే పండుగ వాతావరణం లో మళ్లీ ప్రారంభిస్తామన్నారు. 2014 నుంచి 2019 మధ్యలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని,ఒక్క ఛాన్స్ అన్న జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు వెనక్కి నెట్టాడని ఆనందబాబు ఎద్దేవ చేశారు.చిన్నచిన్న గ్రామాల్లో కూడా లక్షల కోట్లు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామని, అదేవిధంగా ఇప్పుడు కూడా చంద్రబాబు నాయుడు



నేతృత్వంలో మంచి విజన్ తో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు కళ్ళుగా అభివృద్ధి చేస్తారన్నారు. అనంతరం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు ప్రభుత్వం తరఫున మంజూరైన బియ్యం పంపిణీని ఆనందబాబు లాంఛనంగా గ్రామంలో ప్రారంభిం చారు.ఈ ఉచిత బియ్యం పంపిణీని ఐలవరం తోపాటు అద్దేపల్లి,భట్టిప్రోలు గ్రామాలలో ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు అందించనున్నట్లు తెలియ వచ్చింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,జడ్పీటీసీ తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ,తహసిల్దారు ఎం శ్రీనివాసరావు,ఎంపీడీవో ఎస్ వి రమణ,ఈవో పి ఆర్ డి టి ఊహారాణి,ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ పలు శాఖల అధికారులు,తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లె పండుగ వారోత్సవాల్లో ఎమ్మెల్యే

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా మార్కాపురం మండలంలోని రాయవరం, కోల భీమునిపాడు, పెదనాగులవరం, బోడపాడు తదితర గ్రామాల్లో పలు సిమెంటు రోడ్లకు భూమి పూజ కార్యక్రమాన్ని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే నాలుగు సంవత్సరాలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి పెద్దల సహకారంతో మార్కాపురం నియోజకవర్గంలోని అంతర్గత రోడ్లను, డ్రైనేజీలను, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రతిదీ పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీల మేరకు నేడు మండలంలోని ప్రతి గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కొలభీమునిపాడు



గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. గ్రామానికి చెందిన వైద్య సిబ్బంది గైర్హాజరు అవడంతో వారికి మెమో జారీ చేయాలని శాసనసభ్యుల వారు ఇంచార్జ్ ఎంపీడీవోకి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, ప్రకాశం జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్, మండల అధికారులు, పలు గ్రామాల సచివాలయ సిబ్బంది, పలు గ్రామాల తెలుగుదేశం నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగతో గ్రామాలు అభివృద్ధి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీ కృష్ణ ప్రసాద్ అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం కర్లపాలెం గణపవరం రోడ్డులోను ,ఎంవి రాజుపా లెంలోను మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకం కింద 60 లక్షలతో నిర్మించనున్న సీ సి రోడ్డులకు ఎంపీ తెన్నేటి కృష్ణప్ర సాద్ శంకుస్థాపన పూజలు చేశారు.ఈ సందర్భంగా కృష్ణప్ర సాద్ మాట్లాడుతూ పల్లెలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం 13423 గ్రామాలలో 4500 కోట్ల తో 30 వేల పనులను చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి ,జడ్పీటీసీ పిట్ల వేణు గోపాల్ రెడ్డి, ఎన్ ఆర్ జి ఎస్ పిడి విజయలక్ష్మి, ఏపిడి సువార్త, డిపిఆర్ఓ జె.హరిరమకృష్ణ ,తహశీల్దార్ సుందరమ్మ



,ఎంపీడీఓ ఏ. శ్రీనివాసరావు, ఈ ఓ పి ఆర్ డి వి వి శ్రీనివాసు,పంచాయతీ రాజ్ ఏ ఈ రమేష్ బాబు,కార్యదర్శి సునీత ,ఏ పి ఓ మహేష్ ,పెనుమెత్స బాపిరాజు ,రామరాజు ,మాజీ జడ్పీటీసీ గంపుల కన్నయ్య ,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,షేక్ బాష ,చిలకల సురేంద్ర ,సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

### నూకసాని బాలాజీని కలిసిన

# మూడికొండయ్య యాదవ్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా ఇటీవల భాద్యతలు చేపట్టిన నూకసాని బాలాజీని మండలంలోని బోయమడుగుల పంచాయతీ వెంకటాయచెరువు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త మూడికొండయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం విజయ వాడలోని క్యాంపు



కార్యాల యంలో బాలాజీని కలిసిన కొండయ్య యాదవ్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానిం చి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి చేయాలని కోరారు.

### బేతపూడి పంచాయతీలో

# సి.సి.రోడ్లకు శంఖుస్థాపన: అనగాని

రేపల్లే, మేజర్‌న్యూస్: చేసిన మంత్రి అనగానిపంచాయితీల అభివృద్ధి ద్యేయంగా పల్లె పండుగ కార్యక్రమం కూటమి ప్రభుత్వం చేపట్టిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని బేతపూడి పంచాయతీలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసి పంచాయతీలను అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిపిందని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీల అభివృద్ధి ధ్యేయంగా అడుగులు వేస్తూ ప్రతి గ్రామంలో రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో సంక్రాంతి కల్లా సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి, ఆర్.డి.ఓ.రామలక్ష్మి, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎం.పి.డి.ఓ.శోభారాణి, తెలుగుదేశం పార్టీ నాయకులు కుడితిపూడి నరసింహారావు, పరుచూరి రాఘువ, వాకా వెంకటేశ్వరరావు, బొర్రా వీరభద్రం, మాజీ ఎంపీపీ కారుమూరు



జ్యోతి ఎస్ పాదం, మోర్ల దేవరాజు, పరు చూరి బసవశంకర్, గాలి,మేస్త్రి, దావీదు, రవి, వాకా గోపి, బేతపూడి టీడీపీ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

రాచర్ల, మేజర్‌న్యూస్: గ్రామాలను అభివృద్ధి చేయటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. రాచర్ల మండల ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ అధికార యంత్రాంగం ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గ అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. రాచర్ల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు రూ.2.50 కోట్లు మంజూరు చేసి నేడు 'పల్లె పండుగ' వారోత్సవాల్లో ప్రారంభించటం జరిగిందన్నారు. అదే విధంగా మ్యాని ఫెస్టోలో ఇచ్చిన ప్రతి అంశాన్ని నెరవేర్చి తీరుతామని, పేదలకు, రైతులకు, మహిళా సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం



కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైస్ ఎంపీపీ ఈదుల సుజాత, సర్పంచ్ సగినాల రాయలమ్మ, ఎంపీడీవో వెంకటరామిరెడ్డి, ఎమ్మార్వో వెం కటేశ్వర్లు, పంచాయతీరాజ్ డిఈ సుబ్బారెడ్డి, సర్పం చులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొ న్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో గ్రామాభివృద్ధి పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూటమి సర్కారు శ్రీకారం చుట్టిందని, ఐదేళ్ల పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తర్వాత, మళ్ళీ మన గ్రామాలు అభివృద్ధి బాటపడుతున్నాయని అన్నారు. గ్రామసభల్లో ఆమోదించిన 30 వేల పనులకు సంబంధించిన పనులు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. పల్లె పండుగ ప్రగతికి అండగా వారోత్సవాలలో భాగంగా మంగళవారం వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం గ్రామంలో రూ.30లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది.గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మాలకొండయ్య పేర్కొన్నారు. గ్రామ స్వరాజ్యం ఎన్డీఏ సర్కార్‌తోనే సాధ్య మవుతుందని ఒకే



రోజు 13,326 పంచాయతీ గ్రామసభలు, అభివృద్ధి పనులకు తీర్మానాలు చేయడం చరిత్రాత్మకం అన్నారు. పల్లె పండుగలో రూ.4,500 కోట్లతో 30 వేల పనులు చేపడుతున్నామన్నారు. సంక్రాంతి లోపు గ్రామాల్లో 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లుపూర్తిచేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులు భిక్షాటన చేసేలా చేసిందన్నారు. జగన్ పాలనలో తట్ట మట్టి వేయకుండా, పంచాయతీ నిధులను కూడా దారి మళ్లించారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక పార్టీ నేతలు, మండల కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బత్తాయి రైతు బేజార్

- నవర్షానికి రాలుతున్న బత్తాయి పూత
- ఏం చేయాలో అర్థం కాక బత్తాయి రైతులు గగ్గోలు

పామూరు, మేజర్‌న్యూస్: గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు బత్తాయి పూత రాలిపోతుంది. చెట్లకు పూత పుష్కలంగా ఉంది అని ఆనందోత్సవంలో ఉన్న బత్తాయి రైతులకు కన్నీరు మిగులుతున్నాయి. ఒకపక్క వర్షం తాకిడికి పూత రాలడం మరోపక్క పూత నాని చెట్టు పైనే కుళ్ళి పోతుంది. దాంతో బత్తాయి రైతులు ఏం చేయాలో అర్థం కాక దీన స్థితిలో ఉన్నారు. బోర్ల కింద సాగు చేసిన బత్తాయి తోటలలో పూత దశలో ఉన్న బత్తాయి తోటలను సంబంధిత అధికారులు పరిశీలించాలని పలువురు రైతులు వాపోతున్నారు.





# సమన్వయంతో పని చేయండి

## భారీ వర్షాలతో తలెత్తే సమస్యలను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి
## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి
## ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వకుండా చర్యలు తీసుకోవాలి
## జిల్లా ఉన్నతాధికారుల సమీక్షలో మంత్రి స్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారీ వర్షాల వలన ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్థంగా ఎదుర్కొనేలా సన్నద్ధమవ్వాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ, సచివాలయాలు, వాలంటీర్ల శాఖమంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. ఈ దిశగా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. అల్పపీడనం నేపథ్యంలో జిల్లాలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నందున మంగళవారం ప్రకాశం భవనంలో కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఏ.ఎస్.పి నాగేశ్వరరావుతో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

### సత్వర స్పందనపై సంతృప్తి

జిల్లాలోని పరిస్థితి, లోతట్టు ప్రాంత ప్రజల తరలింపు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, వర్షాలు కురుస్తున్నప్పటికీ వివిధ సేవలలో అంతరాయం కలుగకుండా తీసుకుంటున్న చర్యలు, సంబంధిత శాఖల మధ్య సమన్వయం కోసం వివిధ స్థాయిలలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసిన విధానాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. వాతావరణ శాఖ హెచ్చరికలతో సత్వరమే స్పందించి ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే మూడు రోజుల పాటు కూడా మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలోనూ ప్రాణనష్టం జరుగకుండా చూడాలనీ, ఆస్తి నష్టాన్ని కూడా సాధ్యమైనంత నివారించాలని స్పష్టం చేశారు. ఇటీవల బదిలీలు జరిగినందున





మండల స్థాయి అధికారులు కొత్తగా వచ్చారని, ఈ దృష్ట్యా స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు.

### అండగా కూటమి ప్రభుత్వం

ఇప్పటి వరకు కురిసిన వర్షాలు జిల్లాలోని వర్షాభావ ప్రాంతాలలో సాగుకు ఉపయోగకరంగా ఉన్నాయని మంత్రి అన్నారు. అయితే ఇప్పటికే సాగు చేసిన పంటలు దెబ్బతిన్నకుండా తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పంటలు దెబ్బతింటే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రైతులను ఆదుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. చేపల వేటకు వెళ్లవద్దని ప్రభుత్వం హెచ్చరించినందున మత్స్యకారులతో పాటు భృతి కోల్పోయిన వారికి సాయంపైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చిస్తామని మంత్రి తెలిపారు.

### వాగుల వద్ద హెచ్చరికలు

వర్షాలపై ఆర్.టి.జి.ఎస్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా కాజ్వేలపై నీళ్లు ప్రవహిస్తున్నప్పుడు వాటిపై రాకపోకలు సాగించకుండా చూడాలని చెప్పారు. మహిళా పోలీసులు, వి.ఆర్.ఏ.లు, స్థానిక సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మైకుల ద్వారా ప్రజలకు అప్రమత్తం చేయాలని మంత్రి చెప్పారు. జనావాసాల మధ్య నీళ్లు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

### సమన్వయం అత్యవసరం

వర్షాల వలన ప్రజలు ఇబ్బంది పడకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. తాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడడంతోపాటు కలుషిత కాకుండా నాణ్యతా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు చురుకుగా చేపట్టాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలన్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందిస్తూ శాఖాపరంగా తీసుకున్న చర్యలను వివరించారు.

### కంట్రోల్ రూము పరిశీలన

తొలుత గ్రీవెన్స్ హాలులో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి కంట్రోల్ రూమును మంత్రి పరిశీలించారు. విపత్తు నిర్వహణ శాఖ డి.పి.ఎం మాధురి ఆధ్వర్యంలో 24 గంటలూ పనిచేసేలా ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. కాగా, ఏ విషయాలకు సంబంధించిన ఫోన్ కాల్స్ ఎక్కువగా వస్తున్నాయని ఇందులోని సిబ్బందితో మంత్రి ఆరా తీశారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే సమన్వయంతో పరిష్కరించేలా చూడాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, సి.పి.ఓ. వెంకటేశ్వర్లు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఉద్యాన అధికారి గోపీచంద్, గృహనిర్మాణ అధికారి పి.శ్రీనివాసప్రసాద్, డి.పి.ఓ. జి. వెంకటనాయుడు, డి.టి.సి. సుశీల, ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. డి.ఎం. ఓ.శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి పథకంలో లక్షల్లో నగదు స్వాహా

## గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా ఆడిట్ నిర్వహణ
## సచివాలయాలకే పరిమితమైన ఆడిట్ సిబ్బంది

పిట్లలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని 14 గ్రామపంచాయతీ పరిధిలోని 2023లో జరిగిన ఉపాధి పనులకు సంబంధించిన ఆడిట్‌ను అధికారులు గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులతో కలిసి అవినీతికి పాల్పడిన టిపి వెంకటేశ్వర్లరావు ఇప్పుడు జరుగుతున్న ఆడిట్లో అవినీతి తప్పులు కప్పిపుచ్చుకునేందుకు గ్రామాల్లోని ఫీల్డ్ అసిస్టెంట్లతో విచారణ జరుగుతున్నా అధికారులకు పెద్ద మొత్తంలో ఆశ చూపిస్తున్నారు. కనీసం ఒక్కొక్క ఫీల్డ్ ఆఫీసర్ దగ్గర నుండి 20 వేల నుంచి 40 వేల వరకు చెల్లించాలని లేనిచోపెద్ద ఎత్తున రికవరీ చేయవలసి వస్తుందని బెదిరిస్తున్నారు. లక్షల్లో జరిగిన అవినీతి నుండి బయట పడేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లను పావులుగా వాడుతూ వచ్చిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా సచివాలయాలకే పరిమితమయ్యారు. తూతూమంత్రంగా తతంగం జరిపి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈనెల మండల స్థాయిలో జరిగే మండల సమావేశం గుట్టు చప్పుడు కాకుండా నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు తమ పరిధిలోని పనులు సక్రమంగా జరిగిన కూడా ఈ అవినీతి తిమింగలం వదలటం లేదని తమ చేతి డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. గత ప్రభుత్వంలో మండల స్థాయిలో ప్రజాప్రతినిధిగా ఉన్న మేజర్ పంచాయతీ చందోలు గ్రామంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. ప్రజాప్రతినిధి ప్రోత్సలంతో టిపి వెంకటేశ్వర్లరావు ఇష్టానుసారంగా ఉపాధి హామీ కూలీలు పనికి రాకుండానే ప్రజా ప్రతినిధి బంధువులకు దొంగ హాజరు నిర్వహించి అవినీతికి పాల్పడ్డారు. ఈ అవినీతి తిమింగలానికి మండల కేంద్రంలోని ఫీల్డ్ అసిస్టెంట్ పూర్తి సహకారాన్ని అందిస్తూ నగదు వసూలు చేసే బాధ్యతలు చేపట్టాలని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి గ్రామాల్లో పూర్తిస్థాయి విచారణ నిర్వహించి ఉపాధి హామీ పథకం ద్వారా అక్రమంగా దోచుకున్న లక్షల్లో ఉన్న నగదును తిరిగి రికవరీ చేసి ప్రభుత్వానికి చెల్లించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# దర్శి అభివృద్ధికి సహకరించాలి

## మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయాల ఏర్పాటుకు స్థలాలు కేటాయించాలి
## కలెక్టర్‌ను కోరిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలపై ప్రకాశం జిల్లా కలెక్టర్‌తో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమీక్షించారు. ఒంగోలులోని కలెక్టరేట్లో మంగళవారం దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కలెక్టర్ తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. గత రెండు రోజులుగా జరుగుతున్న పల్లె పండుగ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన ప్రభుత్వ పరమైన ఆటంకాలు తొలగించేందుకు కలెక్టర్‌తో మాట్లాడారు. దర్శి మున్సిపల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకునేందుకు స్థల కేటాయింపులకున్న అడ్డంకులను తొలగిపోయేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ స్థలాన్ని కేటాయించాలని అందుకు సంబంధించిన ప్రతిపాదనలను వివరించారు. దర్శి నగరపాలక పంచాయతీగా అభివృద్ధిలో ఉన్న ఈ ప్రాంత మున్సిపల్ కార్యాలయ భవనం ఏర్పాటు అవసరం ఎంతైనా ఉందని వివరించారు. వెంటనే స్థలాన్ని కేటాయిస్తే



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అదే విధంగా మున్సిపల్ శాఖ మంత్రితో నిధుల మంజూరుపై కృషి చేస్తానని వివరించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వపరంగా వివిధ కార్యాలయాలలో ప్రభుత్వ పథకాల అమలు సులభతరం చేసేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ తెలిపారు. అదేవిధంగా దర్శి అభివృద్ధికి కలెక్టర్ సహకారం ఎల్లప్పుడూ ఉండాలని కోరామని, ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి ప్రతి లబ్ధిదారునికి అందేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె వివరించారు.

# దేశ ఖ్యాతిని చాటిన అబ్దుల్ కలాం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: భారత 11వ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ 93వ జయంతిసందర్భంగా మంగళవారం దర్శి నగర పంచాయతీ ఆఫీస్ లో అబ్దుల్ కలాం జయంతి వేడుకలలో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో పుట్టి అసాధారణ ప్రజ్ఞాపాటవాలతో భారతదేశపు మిస్సైల్ మ్యాన్‌గా పేరు పొందిన భారతరత్న అబ్దుల్ కలామ్ కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని ఆయన



బోధనలు భావితరాలకు ఎప్పటికీ మార్గదర్శకం అన్నారు. అనంతరం ప్రపంచ చేతి పరిశుభ్రత దినోత్సవం గురుంచి ప్రజలకు వివరించారు. చేతుల పరిశుభ్రత గురించి తెలుసుకోవటం చాలా ముఖ్యం అని, ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన అంటువ్యాధులు, ఇన్ఫెక్షన్స్ రాకుండా నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయితీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండల స్పెషల్ ఆఫీస్ మెప్మా పీడీ రవికుమార్, నగర పంచాయతీ కమిషనర్ మహేష్, సిబ్బంది, సచివాలయ పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలకు భోజనం పంపిణీ

కందుకూరు, మేజర్‌న్యూస్: తుపాను ప్రభావిత ప్రాంతాల్లో భోజన సదుపాయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఏర్పాటు చేశారు. కందుకూరు పట్టణంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు నీట ముని గాయి. ముఖ్యంగా గడ్డంవారి



కష్టాలు 1,2 వార్డులోని యానాది కాలని, పుట్ట ప్రాంతాలో ఇళ్లల్లోకి నీరు చేరాయి. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సుమారు 200 మందికి తన సొంత నిధులతో భోజన సదుపాయం ఏర్పాట్లు చేశారు. పట్టణ మున్సిపల్ కమిషనర్ కే.అనూష, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గడ్డం మాలకొండయ్య, ముచ్చు వేణు, పులి నాగరాజు, వడ్డెల్ల రవిచంద్ర, ఇతర నాయకులు పాల్గొన్నారు.







# పల్లెసీమల్లో అభివృద్ధి పరుగులు

### ఉలిచి, కరవది, చేజర్లలో 'పల్లె పండగ'లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

### రూ.2.10 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గ్రామాలు అభివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగ జరుగుతుందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఉలిచి గ్రామం, కరవది గ్రామం, చేజర్ల గ్రామాల నిర్వహించిన 'పల్లె పండుగ' పంచాయతీ వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సుమారు రూ.2.10 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా జరగాలనే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం పల్లె పండుగకు శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే స్థానిక ప్రజల సహకారం కూడా ఎంతో అవసరం అన్నారు. ఐక్యతతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కామేపల్లి శ్రీను, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే మార్గానికి భూ సేకరణ వేగవంతం చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎం కార్యదర్శి ప్రద్యుమ్న ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నడికుడి - శ్రీకాళహస్తి రైల్వేమార్గ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియలో నిర్వాసితులకు పరిహారం త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న చెప్పారు. మంగళవారం అమరావతి నుంచి సంబంధిత రైలుమార్గం వెళ్తున్న జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ పాల్గొన్నారు. కనిగిరి, పామూరు మండలాలలో భూసేకరణ ప్రక్రియలో పరిహారం చెల్లింపులో జాప్యంపై ప్రద్యుమ్న ఆరాతీశారు. వారంలోగా ఈ సమస్య పరిష్కారమయ్యేలాగా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. అనంతరం భూసేకరణ విభాగ సూపరింటెండెంట్ సంజీవరావుతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.



# పల్లె ప్రగతికి బాటలు

### నరేగా నిధులతో గ్రామాల అభివృద్ధి

### జగన్ పాలనలో జలజీవన్ మిషన్ నిర్వీర్యం

### మునుపెన్నడూ లేని విధంగా పంచాయతీలను తీర్చిదిద్దుతాం: మంత్రి గొట్టిపాటి రవికుమార్







అద్దంకి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు కొరిశపాడు మండలం పమిడిపాడు గ్రామంలో జరిగిన 'పల్లెపండుగ -పంచాయితీ వారోత్సవాలు' కార్యక్రమానికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పమిడిపాడు గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు 40 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. కొరిశపాడు మండలంలోని అన్ని గ్రామాలకు కలిపి దాదాపుగా రూ.11 కోట్ల 80 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సీ కాలనీ వాసులు సామాజిక భవనం మరియు మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకురాగా త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో సుమారు 60 కోట్లకు పైగా నిధులతో గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, గృహాలు, గోకులం షెడ్లు, పంట కాలువలు, ఫారం ఫాండ్ల పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామాల్లో ఒక అభివృద్ధి పని జరగలేదన్నారు. జగన్ పాలనలో పంచాయతీలను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రోడ్లు తాగునీరు, పారిశుద్ధ్యం వీధిలైట్లు ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని ఆయన వెల్లడించారు.

**గ్రామాలను నాశనం చేసిన వైసిపి**

వైసీపీ ప్రభుత్వం సంస్కృతి సంప్రదాయాలను పక్కనపెట్టి గ్రామాలను నాశనం చేసిందని, కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో నరేగ నిధులను ఉపయోగించి గ్రామాలను అభివృద్ధి చేయడం జరిగిందని, కానీ వైసీపీ ప్రభుత్వం నరేగ నిధులను పక్కదారి పట్టించి జేబులు నింపుకుందన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో మాత్రమే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు.

**జలజీవన్ మిషన్ నిర్వీర్యం**

జగన్ పాలనలో జలజీవన్ మిషన్‌ను నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు, జలజీవన్ మిషన్‌లో కూడా 100 కోట్ల స్కాం చేసి పేదలకు మంచినీరు ఇచ్చే విషయంలో కూడా నిధులను దోచుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఉండే ప్రాంతాల్లో అభివృద్ధి జరగకుండా చేసిన ఘనత వైసీపీదేనని కూటమి ప్రభుత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టి గ్రామాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని తద్వారా గ్రామాల్లో ప్రగతి పుంజుకుంటుందని అందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొరిశపాడు మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# ప్రజా అవసరాలను తీర్చడమే కూటమి లక్ష్యం

### అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లే, మేజర్‌న్యూస్: పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్రంలో 4500 కోట్ల నిధులతో 30 వేల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మంగళవారం రేపల్లె రూరల్ మండలం మోర్లవారిపాలెం, వేజెడ్లవారిలంక, బేతపూడి గ్రామ పంచాయతీల పరిధిలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. పల్లె పండుగ వారోత్సవాలో మంత్రి సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా గ్రామాల్లో అంతర్గత సిమెంట్ రహదారులు నిర్మాణానికి నిధులు విడుదల చేయడం జరిగిందని, అదేవిధంగా చేపట్టడం జరిగింది అన్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పారిశుధ్యం మెరుగుపరచడం, రహదారులు పక్కా మురుగు కాలువల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. గ్రామాల అభివృదే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. పల్లె పండుగతో గ్రామాల్లో పండుగ వాతావరణం ఏర్పడటం సంతోషకరమన్నారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో విచ్చలవిడిగా నిధులు దుర్వినియోగం అయ్యాయని వాటిని ఏం చేశారనేది కూడా తెలియడం లేదని అన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ మంత్రి ఎవరు, ఎవరున్నారు కూడా ఎవరికి తెలియని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. గ్రామాల్లో ఉండే వారికి కనీసం వంద రోజులు పని కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నిర్వహించుకుంటున్న పల్లె పండుగతో మాట ఇచ్చినట్లే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. వేజెండ్ల వారి లంక గ్రామంలో నూతనంగా నిర్మించిన మంచినీటి వాటర్ ట్యాంకును కుళాయిలను మంత్రి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి మాట్లాడుతూ 14వ, 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఇప్పటివరకు జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయలు గ్రాండ్ అభివృద్ధి పనులు కింద మంజూరు చేయడం జరిగిందని, జిల్లాలో సుమారు 89 కోట్ల రూపాయలు 15వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా నిధులు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. పండుగ వాతావరణంలో పల్లె పండుగ ఈనెల 21వ తారీకు వరకు నిర్వహించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీఓ ఎన్.రామలక్ష్మి, ఎంపీడీవో శోభారాణి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఈఓఆర్పిడి మల్లికార్జునరావు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ డీఈఈలు, ఏఈలు, గ్రామ కార్యదర్శులు, గ్రామ సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మీ, తెదేపా మండల అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, ఆనగాని శివప్రసాద్, తాత ఏడుకొండలు, పి.మురళీధర్ రావు, డాక్టర్ వేజెళ్ల పూర్ణానంద్, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు
శ్రీ శిద్దా రాఘవరావు గారి తనయుడు
యువ పారిశ్రామిక వేత్త, మా డైనమిక్ లీడర్
శ్రీ శిద్దా సుధీర్ కుమార్ గారికి
హృదయపూర్వక
జన్మదిన
శుభాకాంక్షలు
ఎ. మురళీ క్రిష్ణ
ఎ. క్రిష్ణ ప్రసాద్
కె. శ్రీనివాసరావు
కె. రంగారావు
టి. సతీష్ చౌదరి
జి. నజీర్ అహ్మద్
యస్.వి.యం.యల్. నరసింహారావు
ఆర్. మధుసూధనరావు
యం. శ్రీనివాసరావు
బి. నరేంద్ర
జి. హనుమంతరావు
బాబు, హెచ్.ఆర్.
శిద్ధా రాఘవరావు గారి అభిమానులు

## వర్షాల పట్ల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై మాధవరావు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హనుమంతుని పాడు ఎస్సై కే.మాధవరావు విజ్ఞప్తి చేశారు. వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు చిన్న పిల్లలు ముట్టుకోకుండా చూడాలని, అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్లకూడదని, వ్యవసాయ పొలాల దగ్గర బోరు మోటర్ దగ్గర రైతులు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా మట్టి మిద్దెలో ఉండరాదని భారీ వర్షాల కారణం వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలను కోరారు. చిన్న పిల్లలు ఈత కోసం కుంటలు, చెరువులలో దిగి చనిపోయే ప్రమాదం వుంది కాబట్టి తల్లిదండ్రులు అప్రమత్తంగా వుండాలని, వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా చూసి నడపాలి అని జారి పడే ప్రమాదం వుంది, సమస్య వుంటే వెంటనే ఫోన్ 9121102211 నెంబర్‌కు ఫోన్ చేసి తెలపగలరని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## పురపాలక సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ కార్యాలయము నందు రెవెన్యూ, ఇంజనీరింగ్ విభాగాల సిబ్బంది, సచివాలయ సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ విభాగం గురించి చర్చిస్తూ ఇంటి పన్నుల, ఖాళీ స్థలం పన్నులు, నీటి పన్నులు వసూళ్ల వేగవంతం చేయాలని సచివాలయ అడ్మిన్ సెక్రటరీలను ఆదేశించారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ల విషయమై మాట్లాడుతూ వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు, మొండి బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని ఆదేశించారు. అనంతరం ఇంజనీరింగ్ విభాగ సిబ్బందితో మాట్లాడుతూ వార్డులలో నీటి సరఫరా విధిగా జరుగుతున్నదో లేదో పర్యవేక్షించి ఏమైనా సమస్యలనుచో మున్సిపల్ ఇంజనీర్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. లీకుల విషయమై అలసత్వం వహించకూడదన్నారు. మున్సిపల్ ఇంజనీర్, రెవెన్యూ ఆఫీసర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అవయవ దానం స్ఫూర్తిదాయకం

**- డీఎంహెచ్వో విజయమ్మ**



బాపట్ల, మేజర్‌న్యూస్: ఒక మనిషి చనిపోయినప్పటికి అవయువ దానం ద్వారా ఇతరుల ప్రాణాలు రక్షించడానికి చేసే సేవ చిరస్మరణీయం అని తెలియజేశారు బాప˘ట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయ మ్మ. బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నం గ్రామానికి చెందిన చెన్ను శ్రీనివాసరావు అనారోగ్యం కారణంగా మనిపాల్ హాస్పటల్ నందు చికిత్స పొం దుతూ మృతి చెందారు. రెండు కిడ్నీ లు, రెండు కళ్ళు, లివర్ దానం చేయడం జరిగింది. ఆయన చేసిన అవ యువ దానం స్ఫూర్తిదాయకం అని డి ఎం హెచ్ ఓ పేర్కొన్నారు. చెన్ను శ్రీనివాస రావు కుటుంబ సభ్యులు సహకరించి చేసిన అవయువ దాన సేవకు అభినందిస్తూ కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయమ్మ ద్వారా జీవన్ ధాన్ ట్రస్ట్ వారి అభిన ందన సహకారం కింద పది వేల ఆర్థిక అభినందన గుర్తిం పుగా అందించారు.చెన్ను విజయలక్ష్మి (భార్య), చెన్ను పావని (కుమార్తె) చెన్ను సురేష్ (కుమారుడు), చెన్ను సుబ్రమణ్యం (కుమారుడు) ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి అభినందించారు.

# సాదా సీదాగా సర్వసభ్య సమావేశం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షుడు కందుల వెంకటయ్య అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరు కాగ రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ అధికారులు గైర్హాజయ్యారు. మండలంలో ఎన్నో సమస్యలు ఉండగా ఏమి సమస్యలు లేనట్లుగా సమావేశం సాగింది.అధికారులు వారి ప్రతి పాధికలను చదువుకుంటూ పొయారు.సమస్యలు ఏమి లేవన్నట్లు ఎంపీటీసీ సర్పంచ్ సభ్యులు సమావేశంలో ఒకటి రెండు విషయాలపై తప్ప అన్ని శాఖలపై మౌనం పాటించారు.విద్యాశాఖలో మండలం మొత్తం మీద దాదాపు 84 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీగా ఉన్నాయని తెలిపారు. త్వరితగతిన పూర్తి చేయమని పై అధికారులకు నివేదిక ఇచ్చామని అన్నారు. మల్లపాలెం ఎంపీటీసీ లింగంగుంట్ల రాములు విద్యుత్ అధికారిని ఎన్నో సంవత్సరాల నుంచి పుల్లల చెరువు ఎస్సి పాలెంలోలో ఓల్టేజితో ఇబ్బంది పడుతున్నామని ప్రత్యేక ట్రాన్స్ ఫారం ఏర్పాటు చేసి సమస్యను తీర్చాలని కోరారు. ప్రభుత్వం రైతులకు 9 గంటల విద్యుత్ సరఫరా చేస్తుంటే ఐటివరం గ్రామంలో మాత్రం రైతులకు 6 గంటల మాత్రమే విద్యుత్ సరఫరా ఇస్తున్నారని ఈ విషయమై రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఐటివరం ఎంపీటీసీ గోవిందు శాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఓవర్ లోడ్ కారణంగా ఆరు గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నామని త్వరలో 9 గంటలు రైతులకు విద్యుత్ సరఫరా చేస్తామని సమస్యను పరిష్కరిస్తామని విద్యుత్ అధికారి తెలిపారు. సమావేశానికి గైర్హాజర్ అయిన రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖపై ఎంపీడీవో, ఎంపీపీ మండిపడ్డారు. ఈ సమావేశానికి ఎంపీడీవో వి.వసంతరావు నాయక్, వైస్ ఎంపీపీ కోట్ల నరసమ్మ మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీలు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్న కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ పురవీధుల్లో ఉదయం మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథరెడ్డి పర్యటించారు లోతట్టు ప్రాంతాలైన శారదా పూరి కాలనీ, వెన్నెల కంటి నగర్, రాజీవ్ గాంధీ కాలనీ, గంగపుత్ర కాలనీ ల నందు నిలిచి ఉన్న నీటి తరలింపు వేగవంతం చేయాలన్నారు. వ్యాధులు ప్రభలకుండా యాంటి లార్వాల్ పిచికారి చేయాలన్నారు. కాలనీ వాసులతో మాట్లాడి తగు జాగ్రత్తలు సూచించారు. తుఫాన్ తీవ్రమైతే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం 24 వ వార్డు ఇమ్మడిశెట్టివారి పాలెం సూర్యలంక మెయిన్ రోడ్డు నందు నిలిచియున్న వర్షపు నీటిని త్వరగా అక్కడి నుండి తరలించాలని సిబ్బందిని ఆదేశించారు, తూఫాన్ నేపథ్యంలో వార్డులలో మెయిన్ రోడ్డు ల నందు ఎక్కడ నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.గృహ యజమానుల వద్ద నుండి తడి, పొడి, హానికర వ్యర్థ్యాలను విడిగా తప్పక సేకరించాలన్నారు. రైల్వే స్టేషన్ వద్ద వున్న సులభ్ కాంప్లెక్స్ ని పరిశీలించారు దానిని త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆయన వెంట అసిస్టెంట్ ఇంజనీర్లు ప్రసాదరావు, జి. ఉమామహేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, కరుణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రాలు దాటుతున్న బాపట్ల కీర్తి



బాపట్ల మేజర్ న్యూస్: చింతల అవిజ్ఞ ఓమన్ దేశ రాజధాని మస్కట్ నగరం ఇండియన్ స్కూల్ ఏ ఐ గుబ్రా నందు 9వ తరగతి విద్యను అభ్యసిస్తూ భారతదేశంలో జరుగుతున్న స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొని అనేకమార్లు పథకాలు సాధించి బాపట్ల కీర్తి ప్రజలింప చేస్తుంది. నాలుగు రోజుల పాటు జరిగిన స్విమ్మింగ్ పోటీలలో ఏడు మెడల్స్ సాధించి తోటి క్రీడాకారులకు మరింత ఉత్సాహాన్ని పెంపొందించే విధంగా కృషి చేసింది. ఒరిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ నందు ఈనెల 11 నుంచి 14 వరకు జరిగిన సిబిఎస్సి జాతీయ స్విమ్మింగ్ పోటీలలో నాలుగు సిల్వర్ మోడల్స్, 3 బ్రాంజ్ మెడల్స్ సాధించింది. 50 మీటర్ల ఫ్రీ స్టైల్ పోటీలలో సిల్వర్, 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీలలో సిల్వర్,100 మీటర్ల ఫ్రీ స్టైల్ పోటీలలో బ్రాంజ్ మెడల్, 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీలలో బ్రాంజ్ మెడల్, 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీలలో బ్రాంజ్ మెడల్, 100 మీటర్ల ఫ్రీ స్టైల్ రిలే పోటీలలో సిల్వర్, 100 మీటర్ల మేడ్లీ రిలే పోటీలలో సిల్వర్ మెడల్ సాధించి బాపట్ల సత్తా చాటారు. పోటీలలో వరుసగా మెడల్స్ సాధించిన క్రీడాకారిణికి క్రీడాకారులు, తల్లిదండ్రులు చింతల వినయ్ చౌదరి, కొమ్మినేని మనోజ్ఞ కుమారి, మస్కట్ బ్రిటిష్ స్కూల్ కోచ్ స్టువర్ట్ క్లర్క్, గుంటూరు ఎన్టీఆర్ మున్సిపాలిటీ స్విమ్మింగ్ పూల్ కోచ్ షేక్ కాజా మొహిద్దిన్ చరవాణి ద్వారా అభినందనలు తెలిపారు.

# లేబర్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసు కోవాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని రేపల్లె కార్మిక శాఖ అధికారి ప్రభాకర్ సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తప్ప కూలీలతో పాటు అందరు అర్హులే అని తెల్ల రేషన్ కార్డు తప్పని సరి ఏడాదికి రూ 22 మాత్రమే చెల్లించి లేబర్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 5 స౦ రాలు ఒకేసారి చెల్లించాలి,కేవలం 110/-రూ. మాత్రమే. చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.18 నుండి 55 సంవత్సరాలు ఉన్న స్త్రీ,పురుషులు అర్హులు.ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన,ఇతరులైన ఇందులో చేరవచ్చు అని ఆయన తెలిపారు.రేషన్ కార్డు,ఆధార్ కార్డు,జిరాక్స్ జత చేయాలని బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్ లో అందచేయాలని తెలిపారు.లేబర్ ఇన్సూరెన్స్ వలనకలిగేప్ర˘యోజ నాలు కార్మికశాఖఅధికారివివ రించారు. పాలసీదారుసహజమరణం పొందితేరూ.1,30,000/-రులు ఇన్సూరెన్స్,అలాగే ప్రమాద వశాత్తూ మరణం సంభవిస్తే రూ.6,00000/-,ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా30,000/-రూ,పొందవచ్చును అన్నారు.డెలివరీ కానుకగా రెండుకాన్పులకు30,000/-రూ,చొప్పున వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఒక సంవత్సరంపాలసీ పొందిన తరువాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50% వికలాంగులుగా ఉంటే 2.50 లక్షలు,అదే 100% ఉంటే 5 లక్షల పరిహారం పొందే అవకాశం ఉందన్నారు.ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి 110/-రూ.చెల్లిస్తే 5 సంవత్సరాలవరకుచెల్లించనక్కర్లేదు.అంటే మీరు చెల్లించేది సంవత్సరానికి 22/-రూ,అన్నమాటవెంటనే మీరు,మీ కుటుంబసభ్యులు,స్నేహితులు, బంధువు లందరిని చేర్పిం చండి.ఇలాంటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైనవని ప్రభాకర్ తెలిపారు. కావునవెంటనేమీ మండలంలోని కార్మిక అధికారిని(లేబర్ ఆఫీసర్) ఎంపీడీవో, ఎమ్మార్వో, కార్యాలయాల లోసంప్రదించవచ్చునన్నారు. చివరగా ఒక్క మాట ఈ పథకంలోకి చాలా మంది కార్మికు లు మాత్రమే చేరవచ్చని అనుకుంటారు. అది కానే కాదు తెల్ల రేషన్ కార్డు కలిగి వున్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులే అని లేబర్ ఆఫీసర్ తెలిపారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండి,తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ అడ్వకేట్ తెలియజే శారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ,మహిళా కమిషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు విధాన సేవ సమాచారం పై మంగళవారం అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహ హింస చట్టం,వరకట్న వేధింపుల వంటి చట్టాల పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల సెల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు మహబూబ్, సరళ,విజయ్ న్యాయవాదులు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నా రు.

## జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో కలామ్ జయంతి వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక డాక్టర్ శ్యామ్యూల్ జార్జ్ ఇంజనీరింగ్ కళాశాలలో మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మాన్‌గా కీర్తి ఘడించిన, భారత్ రత్న డాక్టర్ అబ్దుల్ కలామ్ 93వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కలశాల ఎన్ఎస్ఎస్, ఎన్సిసి యూనిట్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కళాశాల టెక్నికల్ అడ్వైసర్ మాజీ మంత్రి వర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్, కార్యదర్శి ఆదిమూలపు విశాల్ అబ్దుల్ కలామ్ జయంతి శుభాకాం క్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ మస్తానయ్య, వివిధ విభాగాధి పతులు, ఎన్ఎస్ఎస్ పిఓ సురేష్ కుమార్, అధ్యాపక అధ్యపకేతర సిబ్బందితో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరా కాలనీలో మురుగు కాలువలు ఏర్పాటు చేయాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: పేటేరు పంచా యతీ పరిధిలో గల ఇందిరా కాలనీలో కొద్దిపాటి వర్షానిక రహదారులు గృహాలు ముంపుకు గురవుతున్నాయని అధికా రు లు వెంటనే స్పందించి సమస్యలు పరి ష్కరించాలని రేపల్లె మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పుసులూరి కోటేశ్వ రరావు కోరారు. మంగళవారం ఇందిరా కాలనీ వాసులతో కలిసి ఆయన మాట్లా డుతూ మురుగు కాలువలు లేకపోవడం వల్ల కొద్దిపాటి వర్షానికి వర్షపు నీరు రోడ్లపై గృహాలలో చేరి నానా అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. అధికారులు స్పందించి మురుగు కాలవలు ఏర్పాటు చెయ్యాలన్నారు.

# ప్రజలకు ఇబ్బంది రానివ్వొద్దు: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, నగర మేయర్ గంగాడ సుజాతతో కలసి మంగళవారం ఉదయం ఒంగోలు నగరంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షం నీరు నిల్వకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని మున్సిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తొలుత జిల్లా కలెక్టర్ పోతురాజు కాలును పరిశీలించారు. ఆ ప్రాంత ప్రజలతో మాట్లాడారు. ఈ ప్రాంతంలో వర్షం నీరు నిల్వకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం కొప్పోలు రోడ్డులోని జర్నలిస్టు కాలనీ 1వ లైను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా నిన్నా, ఈ రోజు పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలో కోస్టల్ మండలాలు ఐదు వున్నాయి, ఈ ఐదు కోస్టల్ మండలాల్లో 53 హబిటేషన్లు వున్నాయి, అందులో పూరి ఇళ్ళను గుర్తించడంతో పాటు 15 పునరావాస కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. ఇందులు 5 పునరావాస కేంద్రాలను ఇప్పటికే ఓపెన్ చేసిన సోమవారం నుండి ఆ ప్రాంత ప్రజలకు భోజన వసతులు కల్పించడం జరుగుచున్నదన్నారు. ఒంగోలు, కొత్తపట్నం, నాగులుప్పడపాడు, టంగుటూరు, జరుగుమల్లి, కొండపి మండలాల్లో 75 మి. మీ వర్షపాతం నమోదు కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. వాగులు, కల్వర్ట్‌లలో నీరు వెళ్లేందుకు ఎలాంటి ఆటంకం ఉండకుండా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. వాగులు వంకల్లో, సైడు కాలువల్లో, అన్నిచోట్ల డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తను, పూడికతీత పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టడం జరుగుచున్నదని కలెక్టర్ వివరించారు. ఆయా ప్రాంతాల్లో విఆర్వోలు, వార్డు అమినిటీ, శానిటేషన్ సెక్రటరీలను నియమించి పనులు చేపట్టడం జరుగుచున్నదన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన ముందస్తు చర్యలు చేపడు తున్నట్లు కలెక్టర్ వివరించారు. అన్నీ శాఖల అధికారులను సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తం చేస్తూ జిల్లా యంత్రాంగం అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట, నగరపాలక సంస్థ కమిషనర్ వేంకటేశ్వరరావు, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవితా కేంద్రంలో మాగుంట జన్మదిన వేడుకలు



**దివ్యాంగ విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసిన ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ**

**మాగుంట అభిమానులు దుప్పట్లు, పండ్లు పంపిణీ**

దర్శి, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలోని భవితా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మాగుంట అభిమానులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిడిపి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. దివ్యాంగ విద్యార్థుల మధ్య బర్తడే కేక్ కట్ చేసి మాగుంట జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు దుప్పట్లు, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, కౌన్సిలర్ వీసీ రెడ్డి, గుర్రం బాలకృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే



తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈవో, పిఆర్ డిటి సుకుమార్ ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది సబ్బుతో చేతులు కడుగుతూ హ్యాండ్ వాష్ డే కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈఓఆర్‌డి టి.సుకుమార్ మాట్లాడుతూ అక్టోబర్ 15వ తేదీన గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విధంగా చేయడం వలన వ్యాధులను నివారించడానికి, ప్రాణాలు రక్షించుకోవడానికి సులువైన, సమర్థవంతమైన మార్గమని అన్నారు. సబ్బుతో చేతులు కడుక్కోవడం వలన కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టైపిస్టు రమణారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ అనిల్, రహంతుల్లా, ఎన్‌ఆర్‌జిఎస్ సిబ్బంది, పెద్దన్న, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె పండుగ ద్వారా గ్రామ అభివృద్ధి :ఎంపీడీవో

పంగులూరు, మేజర్ న్యూస్: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో స్వరూప రాణి అన్నారు.పల్లె పండుగ గ్రామపంచాయతీ వారోత్సవాల కార్యక్రమం మంగళవారం మండలంలోని రేణింగవరం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో స్వరూప రాణి మాట్లాడారు. అనంతరం ఆయన సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచా యతీ సెక్రటరీ లామ్ సునీత, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివయ్య, పంచాయతీరాజ్ ఏఈ హనుమంతరావు, హౌసింగ్ ఏఈ కిషోర్ కుమార్, ఏపీవో సంతోషమ్మ, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపి మాగుంటకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎం పి మాగుంట శ్రీనివాసరెడ్డి కి రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఎంపీటీసీ గునుపూడి మాధవి ,బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ శ్రీనివాసరావు, కరెస్పాం డెంట్ బెల్లంకొండ విజయలక్ష్మి లు శుభాకాంక్షలు ఆయన కార్యాలయంలోతెలిపారు. భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

## పంచాయతీల అభివృద్ధికి "పల్లె పండుగ"



అద్దంకి మేజర్‌న్యూస్: పంచాయతీల అభివృద్ధి కొరకు పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సింగయ్య తెలిపారు. మండలంలోని మైలవరం ఉప్పలపాడు వెంపరాల చక్రాయపాలెం గ్రామాలలో సిసి రోడ్లు గోకులం షెడ్ల నిర్మాణాలకు భూమి పూజ మంగళవారం చేశారు. నాలుగు గ్రామాలలో కలిపి మొత్తం 60 లక్షలకు సిసి రోడ్లు వెంపరాల గ్రామంలో సి గోకులం షెడ్డు ను 2.30 లక్షలతో జరగ జరగనున్న పనులకు భూమి పూజ జరిగింది. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాలలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు. గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు త్రాగునీరు వంట వాటికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వరరావు, ఏ పీఓ గాయత్రి లక్ష్మి, ఆయాగ్రామాల సచివాలయ సిబ్బంది, తదితరులున్నారు.

## ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి విరాళం అందజేత



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన కనిగిరి ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కోసం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి నాయకులు అమడసాని బాలకేశవరెడ్డి రూ.10వేలు నగదును పంచాయతీ టిడిపి నాయకులతో కలిసి అందజేశారు. మంగళవారం కనిగిరి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి నగదు అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక అభివృద్ధికి దాతల చేయూత అభినందనీయమని ఆస్పత్రి అభివృద్ధికి విరాళం అందజేసిన అమడసాని బాలకేశవరెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని అభివృద్ధి పనుల మంజూరుకు అదేవిధంగా ప్రజాసమస్యలను పరిష్కరించడానికి తనవంతు కృషిచేస్తానని సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే నాయకులకు సూచించారు. ఎమ్మెల్యే ఉగ్రను కలిసినవారిలో అమడసాని బాలకేశవరెడ్డి, యువనేత ఆర్.కె.వలి, దొనపాటి మోహనరెడ్డి, సిహెచ్ చినకాశయ్య, సుబ్బయ్య తదితరులు ఉన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో కలాం జయంతి వేడుకలు



అద్దంకి మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో భారత రత్న మాజీ రాష్ట్రపతి, మిసైల్ మాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి పాత దర్శి రోడ్డులోని ఎస్ టి కాలనీలో మంగళవారం ఘనంగా జరిగినది.ఈ కార్యక్రమంలో ముందుగా కలాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ కలాం పేపర్ బాయ్ నుండి ప్రెసిడెంట్ స్థాయికి ఎదిగారని, కలలు కనండి సాకారం చేసుకోండి అని సాటి చెప్పిన వ్యక్తి కలాం అని అన్నారు. రాష్ట్రపతి స్థాయికెదిగికూడా తనకంటూ ఏమీ సంపాదించుకోకుండా, నీతి, నిజాయితీలే ఆస్తులుగా మిగుల్చుకున్న మహోన్నతవ్యక్తని, అటువంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని మీ బిడ్డలని కూడా బాగా చదివించుకోవాలని, విద్య ద్వారానే పేదరికం పోతుంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అక్కడి ఎస్ టి పేదలకు, పి ఏ ఎస్ కోటేశ్వరరావు సౌజన్యంతో ఉలెన్ దుప్పట్లు, మరియు బిస్కట్స్ పంపిణీ జరిగినది. దాత పి ఏ ఎస్ కోటేశ్వరరావుని రోటరీ సభ్యులు శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ, డాక్టర్ ఉబ్బా దేవపాలన, విద్వాన్ జ్యోతిచంద్రమౌళి, అద్దంకి లేవి ప్రసాద్, సందిరెడ్డి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బూదవాడ మాజీ ఎంపీటీసీ ఈమని బలరామిరెడ్డి మృతి



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బూదవాడ గ్రామ మాజీ ఎంపీటీసీ ఈమని బలరామిరెడ్డి(73) సోమవారం రాత్రి మరణించారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం బూదవాడ గ్రామంలో జరిగాయి. బలరాం రెడ్డి నాలుగు రోజుల క్రితం మోటార్ సైకిల్ పై ఇంకొల్లు వెళుతూ, బైక్ అదుపు తప్పి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో ఆయన తలకు బలమైన గాయం రావటంతో ఆయనను గుంటూరులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించాడు. బలరామిరెడ్డి మృతదేహాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జంపాని రవిబాబు, జంపాని రాజా, బూదవాడ గ్రామ ఉపసర్పంచ్ గాదె బ్రహ్మారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొమ్మాలపాటి సుబ్బారెడ్డి, పలువురు మండల నాయకులు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియలు జరిగాయి.

## మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు

పొదిలి, మేజర్ న్యూస్ : పొదిలిలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్,జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, టిడిపి మైనార్టీ పట్టణఅధ్యక్షులు డాక్టర్ ఇమాంసా,జిల్లా కార్యదర్శి మహబూబ్ బాషా, షబ్బీర్,మస్తాన్,ముల్లా షబ్బీర్, మెహెరున్,ఖాసీం, అహ్మద్, జహీర్, నజీర్, ఫారీసా పాల్గొన్నారు.


యువనేతకు
జన్మదిన
శుభాకాంక్షలు
యువనేత, డైనమిక్ లీడర్
శ్రీ శిద్దా సుధీర్ కుమార్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
చందోలు మణికంఠ
కురిచేడు

## పిజిఆర్ఎస్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి: సీసీఎల్ ఎ. జె ఎస్ జయలక్ష్మి



బాపట్ల, మేజర్‌న్యూస్: పీజీఆర్ఎస్‌లో నమోదైన సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని సిసిఎల్ఏ జాయింట్ సెక్రెటరీ జయలక్ష్మి ఆదేశించారు. రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం ఆమె వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. పీజీఆర్ఎస్ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సిసిఎల్ఏ జాయింట్ సెక్రెటరీ అన్నారు. నాణ్యతతో పరిష్కరిం చాలని ఆమె సూచించారు. ప్రత్యేక ప్రాధాన్యతనివ్వాలని ఆమె తెలిపారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు,సిపిఓ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను గుర్తించండి: గోగన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దివ్యాంగులను గుర్తించి ఉద్యోగ అవకాశాలు, వ్యాపార నిర్వహణకు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందు రిజర్వేషన్ కల్పించి చిరు వ్యాపారస్తులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ జి.రఘునాధ రడ్డికి వినతి పత్రం అందించారు బాపట్ల జిల్లా జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు ఆదిశేషు. అనంతరం గోగన ఆదిశేషు మాట్లాడుతూ పట్టణ పరిధిలో చదువుకొని ఖాళీగా ఉన్న దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు, పురపాలక షాపింగ్ కాంప్లెక్స్ నందు దుకాణం కేటాయింపులో రిజర్వేషన్ కల్పించి,చిరు వ్యాపారం చేసుకుంటున్న దివ్యాంగులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల నాయకుడు పాత్రులు బాలసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచకర్ల లక్ష్మీ నరసమ్మకు నామన నివాళులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం ప్రైమ్ 9 న్యూస్ రిపోర్టర్ విన్నకోట శ్రీనివాసరావు మేనత్త పంచకర్ల లక్ష్మీ నరసమ్మ మంగళవారం ఉదయం స్వర్గస్తులైన సామాజిక మధ్య మాల ద్వారా తెలుసుకొని చరవాణి ద్వారా పరామర్శించి బాపట్ల పట్టణం శృంగార పురం లోని వారి స్వగృహానికి విచ్చేసి భౌతికకాయంనకు నివాళులర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన బాపట్ల జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ.

## టీడీపీ సీనియర్ నేతకు పరామర్శ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండలం చావలి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బోడపాటి బాల సూర్య ప్రసాదును వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మంగళవారం పరామర్శించారు. ఇటీవల కాలుకు గాయం అయిన కారణంగా ఇంటి వద్దనే ఉంటున్న బి బి ఎస్ ప్రసాద్ ను పరామర్శించిన, ఆనందబాబు ఆరోగ్య విషయాలు ప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయనతో పాటు మాజీ ఎంపీపీ దండే వెంకట సుబ్బారావు,వేమూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు,గ్రామ సర్పంచ్ విష్ణుములకల శ్రీనివాసరావు, తదితరులున్నారు

# గ్రామ సీమల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కుంటుపడిపోయిన అభివృద్ధిని తిరిగి పునర్నిర్మాణం చేసే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పేర్కొన్నారు.పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పెరవలిపాలెం, పెరవలి,చావలి గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగక నిర్లక్ష్యానికి గురైందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం కొరకు కృషి చేస్తున్నదన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో గ్రామ సీమల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్టు గుర్తు చేశారు.ఈ సందర్భంగా పలు సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి విష్ణుములకల శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు,మాజీ ఎంపీపీ దండే సుబ్బా రావు, జనసేన పార్టీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వూసా రాజేష్,దాసరి చిన్న,ఇక్కుర్తి నాగేశ్వరరా వు(నాగయ్య), కంచి సీతారామయ్య,దాది లక్ష్మణరావు, బండారు సూరి బా బు, తహసిల్దారు ప్రమీల,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మిస్సైల్ మాన్ భారతరత్న అబ్దుల్ కలాం జయంతి వేడుక



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల లో అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.పాఠశాల కరస్పాండెంట్ పి మల్లికార్జున రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతరత్న అబ్దుల్ కలాం ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి పథంలో నడవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు చందులూరు రామకోటేశ్వరరావు మాట్లాడుతూ అబ్దుల్ కలాం పేపర్ బాయ్ నుండి మిస్సైల్ మాన్ గా ఎదిగారన్నారు. ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కృత్రిమ అవయవాలుగా నానో మెటీరియల్‌ను ఉపయోగించి అభాగ్యుల జీవితాలలో వెలుగులు నింపారన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ శ్రీనివాసరావు,చేబ్రోలు శ్రీనివాస రావు,కే కోటేశ్వరమ్మ, మురళీధరరావు,వి సుబ్బారావు, అనూల్ హక్ తదితరు ఉపాధ్యాయులు పాల్గొని కలాం జీవిత విశేషాలను ఆదర్శంగా తీసుకుని,ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

# కలాం విద్య ప్రణాళికల సూచనలు మరువలేనివి: తెన్నేటి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలో మున్సిపాల్ ఆఫీస్ దగ్గర ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన లోక్ సభ ప్యానెల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలోనే మొట్టమొదటి విగ్రహం బాపట్ల లొ ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకమని అబ్దుల్ కలాం తో రెండు రోజులు ఆయన మాట్లాడిన సందర్భాన్ని గుర్తు చేసుకొని విద్యార్థులకు విద్యా ప్రణాళికల కోసం ఆయన చేసిన తగు సూచనలను ఎప్పటికీ మరువలేనని అన్నారు. రెండు విభిన్న పార్టీలు ఏకగ్రీవంగా భారత రాష్ట్రపతిగా ఏపీజే అబ్దుల్ కలాం ను ఎన్నుకోవడం ఆనాడు జరిగిన విషయాల్లో గొప్ప పరిణామం. అటువంటి మహనీయుని జ్ఞాపకం చేసుకుంటూ ఆయన నడిచిన అడు గుజాడల్లో మనందరం కలిసి ముందుకు కొనసాగుతూ భారతదేశం కొరకు అబ్దుల్ కలాం ఎంత సేవ చేశారో అలాగే మనమందరం కూడా భరతమాత ముద్దుబిడ్డలుగా సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ పార్టీ నా యకులు పఠాన్ రాజేష్, డి.రామ్మోహన్, నక్క ప్రకాష్ రావు, గవిని ప్రసాద్, కె.ఏడుకొండలు, కొక్కిరాల రాజేంద్ర , సిరాజ్, జనసేన పార్టీ బాపట్ల నాయకులు కామిశెట్టి సాయిబాబు, కలాం అభిమానులు, టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శక్తి ప్రదాత ఏపీజే.అబ్దుల్ కలాం: చల్లా రామయ్య



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఎందరో గొప్ప వ్యక్తులు దేశానికి సేవలందించారు ఏపీజే అబ్దుల్ కలాం శక్తిని అందించారు అని కొనియాడారు వైయస్సార్సీపి దివ్యాంగుల జిల్లా అధ్యక్షుడు చల్ల రామయ్య. బాపట్ల పట్టణం జి బి సి రోడ్డు త్రవ్వ కాలువ వంతెన పక్కన మాజీ రాష్ట్రపతి భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు బాపట్ల జిల్లా వైయస్సార్సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య. ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని చల్లా రామయ్య మాట్లాడుతూ మన దేశంలో ఎంతో మంది గొప్ప వ్యక్తులు ఉన్నారని ఇప్పుడు ఉన్న యువత మనందరమూ కూడా అబ్దుల్ కలాం లాంటి గొప్ప వ్యక్తిని చూసామని, మహానుభావులు దేశానికి సేవ చేస్తే కలాం శక్తిని ప్రసాదించాడని ఆయన పేద స్థితి నుంచి ఎంతో కష్టపడి ఉన్నత స్థానానికి చేరుకుని దేశం కోసం యువత కోసం చేసిన ఆలోచనలు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జగనన్న సైన్యం యారం శేఖర్ బాబు, ఆకురాతి విష్ణుమూర్తి, తన్నీరు సూరి, కత్తుల వెంకటేశ్వర్లు, కుంచాల సుబ్రమణ్యం, కత్తుల వెంకటేష్ పాల్గొన్నారు.

## బికేవీ పాలెంలో పల్లె పండగ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్దేశించిన 'పల్లె పండుగ' కార్యక్రమం విజయవంతంగా సాగుతుండటం మంచి శుభ పరిమాణం అని మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి అన్నారు మండలంలోని బెల్లంకొండ వారి పాలెం గ్రామంలో గ్రామానికి వచ్చిన 15 లక్షల రూపాయల నిధులతో సిమెంట్ రోడ్లు సైడ్ కాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 13,326 గ్రామాలలో మొత్తం 30 వేల పనులు చేపట్టాలనే బృహత్ సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకువచ్చిన ఉప ముఖ్యమంత్రి కే.పవన్ కల్యాణ్ కు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు మనం రమేష్ శా గం కొండారెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇలాంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పల్లెల్లో సంతోషాలు నింపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు. పార్లమెంటు ప్రధాన కార్యదర్శి మేడగం వెంకటేశ్వర రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ రాచ కొండ వెంకట్రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పుట్ట నరసింహారావు, ఏపీఓ జి.మురళి, ఈసీ ఎం.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పురపాలక కమిషనర్ అన్న క్యాంటీన్ తనిఖీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘం సూర్యలంక రోడ్డు నందు గల అన్న కాంటీన్ ను మంగళవారం ఉదయం మునిసిపల్ కమీషనర్ జి. రఘునాథరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. అధిక వర్షాల దృష్ట్యా వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అక్కడి సిబ్బందికి సూచించారు.

## విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భారతదేశ మాజీ రాష్ట్రపతి మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బాపట్ల పట్టణం లోని ఏ వి వి హై స్కూల్ నందు విశ్వహిందూ పరిషత్ మహిళ సత్సంగ్ కార్యదర్శి బండ్రెడ్డి రజని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు, ఎగ్జామ్ పాడ్స్ వితరణ చేశారు. ఆయన చేసిన సేవలు విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై.సత్యవతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం రోజున కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ పాల్గొని ముందుగా భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ వ్యవస్థకు అను శక్తిని జోడించిన మిస్సైల్ మ్యాన్ అని అలానే భారతదేశానికి రాష్ట్రపతిగా తన సేవలు అందించారని, పేపర్ బాయ్‌గా పని చేస్తూ ఏరో స్పేస్ ఇంజనీరింగ్ పూర్తి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళా శాల ఏవో బి.ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి.రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, కే.రాముడు, కే.కిషోర్ బాబు, ప్రసన్న మురళి, జే.రమణారెడ్డి, ఏ.అమృతవల్లి, పి.మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్.రంగస్వామి, ఎన్వి ఎస్ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గర్వించ దగ్గ గొప్ప మేధావి అబ్దుల్ కలాం

పామూరు, మేజర్‌న్యూస్: భారత జాతి గర్వించదగ్గ మేధావి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం అని టిడిపి యువ నాయకులు యారవ శ్రీనివాసులు కొనియాడారు. స్వయంకృషి సేవా సంస్థ కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రజ్ఞుడు, జీవితాంతం దేశ ప్రతిష్టత కోసం తపించిన దేశభక్తుడు అబ్దుల్ కలాం అన్నారు.ఈ కార్యక్రమంలో స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, టిడిపి ముస్లిం మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షేక్. గౌస్ బాషా, పిడుగు శ్రీనివాసులు,మితికల నారాయణ, ఆర్‌ఆర్ రఫీ, మాచర్ల రహిమాన్,పులి నాయబా, ఖాసిం, సయ్యద్ జిలాని బాషా, షేక్.జిలాని, కె.వెంకటనారాయణ, వాయునేని రాఘవ తదితరులు పాల్గొని కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



## విలువలకు నిలువెత్తు రూపం కలాం



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: దేశ రక్షణ రంగ సార్వభౌమత్వ సాధనలో మాజీ రాష్ట్రపతి ఏ పి జె అబ్దుల్ కలాం పాత్ర అద్వితీయమైనది. క్షిపణి శాస్త్రవేత్తగా దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమైనవి. రాష్ట్రపతిగా ఆయన నెలకొల్పిన సంప్రదాయాలు అనన్య సామాన్యమైనవి. నీతి, నిజాయితీ, నిరాడంబరత, నిస్వార్థపరత్వం వంటి విలువలకు ఆయన పట్టం కట్టారు. యువతకు ఆయన చూపిన మార్గదర్శకత్వం అద్భుతమైనది. వారిని ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి. కలాం 93వ జయంతి సందర్భంగా మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయి బాబు, న్యాయవాది జమృద్ బాషా, ఉపాధ్యాయులు మాణిక్యరావు,జాన్ వెస్లీ, లలిత,పద్మజ, శేషాద్రి నాయుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ చైర్మన్, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ , పఠాన్ కరిముల్లా, సుభానిఖాన్, షేక్ సుభాని,సైదా,జానీ బాష,జిలాని,గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కళాశాల చైర్మన్ వెన్నా హనుమా రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ వెన్నా హనుమా రెడ్డి మాట్లాడుతూ భారతదేశం మిస్సైల్ మాన్ అని పిలవబడే కలాం ముఖ్యంగా బాలిస్టిక్ క్షిపణి, వాహన ప్రయోగ టెక్నాలజీ అభివృద్ధికి కృషిచేశారన్నారు. కలాం పుట్టినరోజును మనం ప్రపంచ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కందుల రాజ శేఖర రెడ్డి, వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎడ్లూరుపాడులో పొలం పిలుస్తుంది



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎడ్లూరుపాడు గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు నిర్మల కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలకు కంది పం ట ఈ గ్రామంలో సాగు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు జహీర్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది రవి, ఎంఈఓ సుజాత పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, డిబేటింగ్ పోటీ లు నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె అరుణ కుమారి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన పొన్నపల్లి సత్యనారాయణ (నాన్నగారు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు)హాజరై మాట్లాడుతూ " "కలలు కనండి,వాటిని సాకారం చేయండి" అన్న అబ్దుల్ కలాం గారి పిలుపును గుర్తు చేస్తూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రుల యొక్క ఆశయాలను కలలను,మీ యొక్క కలలను సాకారం చేసుకోవడానికి నిరంతరం కృషి చేయాలని విద్యార్థిని,విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం పోటీలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.వ్యాసరచన పోటీల్లో విజేతలుగా పీ షారోన్,సిహెచ్ జెస్సికా,కె యశ్వంత్ లు. డిబేటింగ్ పోటీలలోజ వర్షిణి,పీ షారోన్,సిహెచ్ జెస్సికాలు బహుమతులు సాధించారని హెచ్‌ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో కె ఎస్ రామకృష్ణ (హోమియో డాక్టర్)జి మురళీ మోహన్,రెడ్డి సుధాకర్,శైలజ,ఎస్ రామకృష్ణ, శ్రీనివాసరావు,హరిప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



# చేతులు కడుక్కుందాం - ఆరోగ్యంగా ఉందాం

కనిగిరి, మేజర్‌న్యూస్: చేతులు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటామని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మండ్రు ప్రవీణ్ కుమార్ అన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగనగర్‌లో మంగళవారం ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మన అరచేతుల్లో కంటికి కనిపించని క్రిములెన్నో ఉంటాయని దీనిని నిర్లక్ష్యం చేస్తూ చేతులు శుభ్రం చేసుకోకుండా ఆహారం తింటే ఆరోగ్యానికి హానికరమని ఆరోగ్యం బాగుండాలంటే క్రమం తప్పకుండా చేతుల్ని శుభ్రం చేసుకోవాలని అన్నారు.పిల్లలకు చేతులు శుభ్రం చేసుకొనే విధానాలపై చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఆహారం తినే ముందు తప్పనిసరిగా చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలకు డెటాల్ సబ్బులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: మాజీ రాష్ట్రపతి భారతరత్న అవార్డు గ్రహీత ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు మంగళవారం కనిగిరి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ కమిషనర్ డానియల్ జోసఫ్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్దుల్‌కలాం భారత అణు రంగంలో అత్యున్నతస్థాయికి చేరి అనేక సేవలు అందించిన గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు. అలాగే ఆయన భారత రాష్ట్రపతిగా దేశానికి మంచి సేవలు అందించిన చిరస్మరణీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, ఏఈ కోటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయిబ్ రసూల్, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత, దేవకి రాజీవ్, వైసీపి నాయకులు పిచ్చిరెడ్డి, అరుణోధర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చేతుల పరిశుభ్రతతో ఆరోగ్యవంతం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రతిఒక్కరు తమ చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చేతుల పరిశుభ్రతతో అంటు వ్యాధులు రాకుండా మంచి ఆరోగ్యవంతంగా ఉంటారని డివిజన్ అభివృద్ధి అధికారి, మండల ప్రత్యేక అధికారి కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం సిఎస్ పురం సచివాలయంల పరిధిలో ప్రపంచ హ్యాండ్ వాష్ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేతులు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా గ్రామాల్లో ప్రజలను చైతన్యపరచాలని అదేవిధంగా ప్రతిఒక్కరు భాధ్యతగా ప్రతిగంటకు ఒకసారి శుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ సిబ్బంది, సచివాలయంల సిబ్బంది, పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



## తుఫాన్ షెల్టర్‌కు తరలిస్తున్న పోలీసులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: భారీ వర్షాల నేపథ్యంలో ఉలవపాడు పరిధిలోని తిరుపతి కుంట కాలనీలో నివాసం ఉంటున్న 50 కుటుంబాల్లోని 40 మందిని మన్నేటికోటలోని తుఫాన్ షెల్టర్‌కు స్థానిక పోలీస్ సిబ్బంది మంగళవారం తరలించారు. అల్పపీడన ద్రోణి ప్రభావం వల్ల భారీ వర్షాలకు నీట మునిగిన కుటుంబాలను పునరావాస కేంద్రాన్ని తరలించినట్లు ఎస్ఐ అంకమ్మ తెలిపారు.

## పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉదయం 10గంటలకు తురకపాలెం గ్రామం, ఉదయం 11గం.లకు దారాం వారి పాలెం, ఉదయం 12 గం.లకు మాధవరం గ్రామంలో భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. మండల పరిధిలోని కూటమి నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పల్లెపండు గ-పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమ ంలో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ అధ్యక్షుడు బి.ఓబుల్ రెడ్డి తెలిపారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తహశీల్దార్ మంజునాధరెడ్డి



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ సోమవారం నుండి కురుస్తున్న వర్షాలు గురువారం వరకు పడేఅవకాశం ఉన్నట్లు ప్రజలు చెరువులు వాగులు వంకలవద్దకు వెళ్లకుండా ఉండాలని అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండకుండా పక్కా ఇళ్లలో ఉండాలని అత్యవసర పరిస్థితుల్లోనే బయట ప్రాంతాలకు రావాలని మట్టిగోడలు చెట్లకింద ఉండరాదని సురక్షిత ప్రాంతంలో ఉండాలని ముఖ్యంగా విద్యుత్ స్తంభాల కింద ఉండరాదని తుఫాను ప్రభావం అధికంగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని తహశీల్దార్ మంజునాధరెడ్డి తెలిపారు.

# మద్యం దుకాణం తొలగించాలని మహిళలు ఆందోళన

కంభం, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపం లో ఉన్న మద్యం దుకాణం అక్కడి నుండి తొలగించా లని మహిళలు ఆందోళన చేపట్టారు. మద్యం దుకా ణం ఎప్పుడు రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉండటంతో మందుబాబులు ఇష్టానుసారంగా ప్రవరి స్తున్నారని అక్కడి స్థానిక ప్రజలు మండి పడుతున్నారు. అలాగే సమీపంలో ఆల్ఫా స్కూల్ ఉండడంతో అటు గా విద్యార్థులు వెలుతూ వస్తూ ఉంటారు కాబట్టి మ ద్యం షాపును అక్కడి నుండి తొలగించాలని సాయి బాబా నగర్ నివాసులు మంగళవారం మహిళలు ఎక్సై ంజ్ కార్యాలయం వద్దకు వెళ్లి సీఐ కొండారెడ్డిని లిఖిత పూర్వకంగా ఇవ్వడం జరిగింది. కాబట్టి సంబంధిత శాఖ అధికారులు స్పందించి అక్కడి నుంచి మద్యం దుకాణం తొలగించాలని స్థానిక మహిళలు వినతిపత్రం ద్వారా కోరారు.



# గ్రామ స్వరాజ్యమే కూటమి ప్రభుత్వ ఆశయం

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

## సంక్రాంతి కల్లా సిసి రోడ్లు ప్రారంభం - రూ.980లక్షలతో 73 అభివృద్ధి పనులకు శ్రీకారం



రేపల్లే మేజర్‌న్యూస్: గ్రామ స్వరాజ్యమే కూటమి ప్రభుత్వ ఆశయం అని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. పంచాయతీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాల కార్యక్ర మానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ మేరకు మండలంలోని వేజెండ్లవారిలంక, బేతపూడి గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలాభివృద్ధికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకము క్రింద 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ.4500 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా గ్రామాలలో అభివృద్ధి అంతంత మాత్రమే జరిగిందని అన్నారు. మహాత్మా గాంధీ కలలను సాకారం చేస్తూ గ్రామ స్వరాజ్యం, గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమవు తుందని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణతో అభివృద్ధి పనుల కు నాంది పలికారని గుర్తు చేశారు. గత పాలకులు గ్రామ పరిపాలనను కుంటుపరిచారని అభివృద్ధి మరచి విపరీత దోరణలతో వ్యవహరించారని మండిపడ్డారు. గ్రామాలలో కుంటుబడిన అభివృద్ధిని ఆగస్టు 23వ తేదీన ఒకే రోజు 13,326 పంచాయతీలలో గ్రామసభలు, నిర్వహించి, గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. ప్రజల ద్వారా తెలుసుకున్న అభివృద్ధి పనులకు తీర్మానాలు చేయడం చరిత్రాత్మకం అన్నారు. సమస్యల పరిష్కారంలో భాగంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నామని చెప్పారు. 2014-19 మధ్య టిడిపి పాలన గ్రామాలలో 25 వేల కిలోమీటర్ల సిసి రోడ్లు వేశమని గుర్తు చేశారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ, బడుగు బలహీన వర్గాలు నివసించే ప్రాంతాలలో సిసి రోడ్లు వేశామన్నారు. జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో కనీసం 1000 కిలోమీటర్ల రోడ్లు కూడా వెయ్యలేదని విమర్శించారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులు భిక్షాటన చేసేలా చేసిందని విమర్శించారు. జగన్ పాలనలో తట్ట మట్టి కూడా వేయకుండా, పంచాయతీ నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని వివరించారు. రేపల్లె నుండి పల్లపట్ల మీదుగా నిజాంపట్నం వెళ్ళు ఆర్ అండ్ బి రహదారి ని కూడా వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అధికారులు నాయకులు పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషిచేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో శంకుస్థాపన చేస్తున్న అభివృద్ధి పనులు అన్ని సంక్రాంతి కల్లా పూర్తి చేసి ప్రారంభోత్సవాలు జరుపుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆర్డిఓ రామలక్ష్మి, ఎంపీడీవో శోభారాణి, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఈఓఆర్పిడి మల్లికార్జునరావు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ డీఈఈ లు, ఏఈలు, గ్రామ కార్యదర్శులు, గ్రామ సర్పంచ్ యార్లగడ్డ లక్ష్మీ, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు,ఆనగాని శివప్రసాద్, తాత ఏడుకొండలు, పి మురళీధర్ రావు, డాక్టర్ వేజెళ్ల పూర్ణానంద్,జనసేన నాయకులు, వివిధ శాఖల అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వసతి, భోజనం అందించాలి : కలెక్టర్



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : భారీ వర్షాల నేపథ్యంలో పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు మెరుగైన వసతులతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా కొత్తపట్నం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి, తుఫాన్ బాధితులకు అందిస్తున్న భోజన సదుపాయాలను, వసతులను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పునరావాస శిబిరాన్ని సందర్శించి ఆశ్రయం పొందుతున్న ప్రజలతో మాట్లాడి అందిస్తున్న వసతులు, భోజన సదుపాయాలను గురించి అడిగితెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస శిబిరాన్ని సందర్శించి పునరావాస ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు ఎలాంటి లోటు రాకుండా అవసరమైన వసతులు కల్పించడంతో పాటు నాణ్యమైన భోజన సదుపాయాలను అందించాలని తహశీల్దార్ ను ఆదేశించారు. పూర్తిగా తుఫాన్ ప్రభావం తొలిగేవరకు పునరావాస సదుపాయాలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. జూనియర్ కళాశాలలో 40 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35 మంది ఆశ్రయం పొందుతున్నారని, వీరి కోసం 24 గంటలు వైద్య సేవలు అందించేలా మెడికల్ క్యాంపులను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తహశీల్దార్ మధుసూధనరావు, జిల్లా కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, అధికారులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– సహాయక చర్యలు అందించడానికి పోలీస్ బలగాలు, బృందాలు సర్వసన్నద్ధం:జిల్లా ఎస్పీ**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. రానున్న 48 గంటలలో భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా పోలీసు శాఖ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని, ప్రత్యేక బలగాలతో బందోబస్తు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయమన్నారు. చెరువులు, కుంటలు నిండి, లోతట్టు ప్రాంతాలు, గండి పడే అవకాశాలపై ముందస్తుగా క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని, ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు సహాయక చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు, సీఐలు, ఎస్సైలు సిబ్బందితో 18 టీములు ఏర్పాటు చేసినట్లు, ప్రతి టీములో 20 మంది సిబ్బంది మరియు ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ బలగాలు సహాయక చర్యల నిమిత్తం సిద్ధంగా ఉన్నారు. సహాయక చర్యల్లో పాల్గొనే బృందాలకు అవసరమైన లైటింగ్ సామాగ్రి, లైఫ్ జాకెట్లు, సహాయచర్యలు నిమిత్తం తాళ్ళు, బ్యాటన్లు, జేసీబీ మొదలగు సామగ్రి సంసిద్ధంగా ఉంచారు. రోడ్లపై విరిగిపడిన చెట్లను వెంటనే తొలగించడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చేయడం, ఉధృతంగా ప్రవహించే నదీ పరీవాహక ప్రాంతాలలో ముమ్మరంగా గస్తీ నిర్వహించాలని, నీట మునిగిన రహదారుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేసి రహదారులను మూసివేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం పొందాలనుకుంటే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌లోని 112కి, పోలీస్ వాట్సాప్ నెంబర్, కాల్ 9121102266, సంబంధిత స్థానిక పోలీసు అధికారులకు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందవలసిందిగా కోరారు. అన్ని సబ్ డివిజన్ పరిధిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయటం జరిగింది. ఈ పోలీస్ కంట్రోల్ రూమ్ 24/7గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటుందని, నదీ పరివాహక ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా విపత్కర పరిస్థితులు ఏర్పడినట్లయితే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ నంబరుకు ఫొన్ చేసి సహాయక చర్యలు పొందాలని తెలిపారు.

# వాతావరణ శాఖ "రెడ్ అలర్ట్"

**నేడు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం**

**సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సర్వసన్నద్ధం**

**ప్రజలు ఇళ్లలోనుండి బయటకు రావొద్దు**

**కలెక్టరేట్‌లో కంట్రోల్ రూము, టోల్ ఫ్రీ నం. 1077**

**జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈ నెల 16వ తేదీన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిస్తూ వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా చెప్పారు. ఈ దృష్ట్యా అత్యవసరమైతేతప్ప ప్రజలెవరూ ఇళ్లలోనుంచి బయటకు రావద్దని ఆమె సూచించారు. వర్షాల వలన ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్ధంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధమై ఉందని మంగళవారం ఒక ప్రకటనలో చెప్పారు. సోమవారం ఉదయం 8.30 గంటల నుంచి మంగళవారం ఉదయం 8.30 గంటల వరకు జిల్లాలో సగటున 51 మిల్లీ మీటర్ల వర్షం కురిసిందని కలెక్టర్ తెలిపారు. శింగరాయకొండ, పొన్నలూరు, ఎన్.జి.పాడు, ఒంగోలు, టంగుటూరు, జరుగుమల్లి, కొండపి, కొత్తపట్నం, సి.ఎస్.పురం, మద్దిపాడు, పొదిలి, తాళ్లూరు, పామూరు, ఎస్.ఎన్.పాడు, పి.సి.పల్లి, ముండ్లమూరు మండలాలలో 80 మి.మీ.ల కంటే అధిక వర్షం కురిసినట్లు చెప్పారు. చీమకుర్తి, మర్రిపూడి, హెచ్.ఎం.పాడు, వెలిగండ్ల, కనిగిరి, కె.కె.మిట్ల, కురిచేడు, దొనకొండ, మార్కాపురం, దర్శి మండలాలలో 40-80 మి.మీ. లవర్షం కురిసినట్లు వివరించారు. మిగతా మండలాలలో 40 మి.మీ. లకన్నా తక్కువ వర్షం కురిసినట్లు తెలిపారు.

**18 గ్రామాలపై ప్రభావం.....**

ఈ భారీ వర్షాలు జిల్లాలోని తీరప్రాంత నాగులుప్పలపాడు, ఒంగోలు, కొత్తపట్నం, టంగుటూరు, శింగరాయకొండ మండలాలలోని 18 గ్రామాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని గుర్తించామని కలెక్టర్ చెప్పారు. వీటి పరిధిలోని 54 హాబిటేషన్లలో ఉంటున్న 56,584 మంది ప్రభావిత మయ్యే అవకాశం ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ హాబిటేషన్ల పరిధిలో పక్కా గృహాలు 9,860, సెమీ పక్కా గృహాలు 3,677, కచ్చా ఇళు 1,058 గుర్తించినట్లు చెప్పారు. ఈ మండలాలలో 33 పునరావాస కేంద్రాలను ముందస్తుగా గుర్తించామని, 5 కేంద్రాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కొత్తపట్నంలో 2, టంగుటూరులో 1, శింగరాయకొండ (పాకల)లో 1, ఎన్.జి.పాడులో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పునరావాస కేంద్రాలలో 214 మందికి ఆశ్రయం కల్పించి నాణ్యమైన భోజనం, తాగునీరు అందిస్తున్నామని చెప్పారు. ఈ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలను కల్పించామన్నారు.

# మర్రిపూడి ఎస్సీ కాలనీలో 15 లక్షల నిధులతో సైడ్ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన



మర్రిపూడి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన మర్రిపూడి ఎస్సీ కాలనీలో 25 లక్షల నిధులతో సైడ్ కాలువల నిర్మాణ పనులకు మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు,వివిధ శాఖల అధికారులు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు, ముందుగా శిలాఫలకాన్ని మండల టిడిపి కన్వీనర్ చేరెడ్డి నర్సారెడ్డి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగదీష్, తాసిల్దార్ జ్వాలా నరసింహారావు,ఏఇ.పి.ఆర్ జాలయ్య,మాజీ జెడ్పిటిసి సభ్యులు తూల్లూరి నరసింహారావు,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి టిడిపి సీనియర్ నాయకులు రేగుల వీరనారాయణ,జిల్లా జర్నలిస్టు ఫోరమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, ఆర్ ఐ రమణ,సర్పంచ్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రావు, వీఆర్వో బడే సాహెబ్,కరెంట్ డిపార్ట్మెంట్ సిబ్బంది గురిజాల జార్జి, టిడిపి సీనియర్ నాయకులు సారెడ్డి యోగి రెడ్డి, సారెడ్డి పుల్లారెడ్డి,చేరెడ్డి నర్సారెడ్డి,గోపిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,కొనిదెన మోహన్ రావు,పాస్టర్ దాసరి స్టీఫెన్,టిడిపి ఎస్సీ విభాగమ నాయకులు కొండ్రు హానక్, కాటయ్య, జాన్, రూబెన్, డ్వాక్రా గ్రూప్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకెళ్లాలి

### ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. ఏడుకొండలు




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు నిబద్ధతతో, బాధ్యతా యుతంగా తమ కెరీర్‌ను కొనసాగించాలని, నలుగురికి ఆదర్శంగా ఉండేలా అందరు నడుచుకోవాలని, ఈ మేరకు కళాశాలలో పూర్తి మౌలిక వసతులతో అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరిగింది అని ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏడుకొండల రావు ఉద్భోదించారు. 2024 మొదట సంవత్సరం ఎంబీబీస్ విద్యార్థుల ఓరియెంటేషన్ కార్యక్రమాలన్ని నిర్వహించారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఓరియెంటేషన్ ప్రోగ్రాంలో అన్ని వైద్య విభాగాల పరిచయ కార్యక్రమంతో పాటు కళాశాల టూర్‌ను ఏర్పాటు చేశారు. సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లి దండ్రుల శ్రమ, వారి ఆలోచనలకూ తగ్గట్టుగా మీరు ఎంబీబీస్ సాధించారని ఇక నుంచి మీరు మాత్రమే మీ కెరీర్‌ను నిర్మించుకుంటుటారని అన్నారు. నిరంతరం పరిశోధన, కొత్త విషయాలను నేర్చుకోవడం ద్వారా మంచి ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని, ఈ మేరకు మీకు సహకరించేందుకు నైపుణ్యం కలిగినా ప్రొఫెసర్స్, సిబ్బంది వున్నారని తెలిపారు. ఇతర అనవసర పోకడలకు ప్రభావం కావద్దని, మానసిక, శారీరిక సమస్యలు వున్నా విద్యార్థులు తమ సమస్యను నేరుగా తీసుకు రావాలని వారికీ తగిన సాయం అందించడంలో అందరు ముందు ఉంటామని తెలిపారు. సీనియర్స్ జూనియన్స్ మధ్య మంచి సఖ్యత కలిగిన వాతావరం ఉండాలని అయన అభిలషించారు. కళాశాలల్లో మానసిక, శారీరిక ఉల్లాసం కోసం, స్పోర్ట్స్, కల్చరల్, లాంటి క్లబ్స్ ఏర్పాటు చేశామని చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఒంగోలు వైద్య కళాశాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉంటారని అందరు వినాలని అయన అన్నారు.

## పిచ్చిమొక్కల తొలగింపు



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండలంలోని నల్లమడుగుల పంచాయతీలో సర్పంచ్ సూరి పోగు రాజమ్మ అంథోని ఆధ్వర్యంలో మంగళవారం రహదారుల వెంబడి పిచ్చిమొక్కల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ రహదారుల వెంబడి పాఠశాలల ఆవరణలో పిచ్చిచెట్లు తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్నివసతులు కల్పించేందుకు కృషిచేస్తున్నట్లు అదేవిధంగా గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇచ్చి రహదారుల శుభ్రత మురుగునీరు నిల్వలు లేకుండా చూడటం గ్రామాల్లో మొక్కలు నాటి పెంచి సంరక్షించడం కార్యక్రమాలను చేపట్టి అన్నిరంగాల్లో ప్రజాప్రతినిధులు నాయకుల సహకారంతో నల్లమడుగుల గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్లు పంచాయతీ ప్రజలుశుభ్రత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి పారిశుద్ధ్య కార్యక్రమాలకు సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో ప్రొక్లెయిన్లతో పిచ్చిచెట్లు తొలగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యస్.రాజమ్మ ఆంథోని, నాయకులు, సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆదినారాయణ రెడ్డి నగర్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలి



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని మూడో వార్డులోని ఆదినారాయణ రెడ్డి నగర్, బత్తుల మాల్యాద్రి ఇంటిదగ్గర ఉన్న బజారు అనేక సంవత్సరాల నుంచి ఈ రోడ్డుకు అర్జీలు పెట్టినప్పటికీ ఫలితం మాత్రం కనిపించడం లేదు. వర్షాలు పడ్డ సందర్భాలలో ఈరోడ్లో నడవాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.









# సేంద్రియ పద్ధతులు పాటిస్తే అధిగ దిగుబడులు

పంగులూరు, మేజర్‌న్యూస్: సేంద్రియ పద్ధతులు పాటించడం ద్వారా మినుములో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి డి సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బూదవాడ, కళ్ళం వారి పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి ఈ గ్రామాల్లోని మినుము పంటను పరిశీలించి, రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులు వాడకం విత్తన శుద్ధి సమగ్ర పోషకాల యాజమాన్యం సమగ్ర సస్యరక్షణ విధానాలను పాటించడం ద్వారా రైతులు అధిక దిగుబడి పొందవచ్చు అన్నారు. అధిక వర్షాల వలన పంటలలో నిలబడ్డ నీటిని తీసివేసి, పొటాష్ ఎరువు,నత్రజని ఎరువులు ఎకరాకు 25 కిలోలు చల్లాలని సుబ్బారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సిద్ధారెడ్డి, హరిబాబు రెడ్డి, మార్కెటింగ్ సిబ్బంది, వ్యవసాయ సహాయకుడు అలెగ్జాండర్, శిలాష్, ఏఈఓ ప్రభాకర్ ,పలువు రైతులు పాల్గొన్నారు.

**అద్దంకిలో..**

తుఫానుకి రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకట కృష్ణ తెలిపారు. వెంకటాపురం మరియు విప్పర్ల వారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి మాట్లాడుతూ గత రెండు రోజులనుండి 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయిందని మినుము, మొక్కజొన్న మరియు పొగాకు పంటలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారిణి ఎస్.దీప్తి మాట్లాడుతూ రాయితీ పై తైవాన్ స్ప్రేయర్ లు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో విప్పర్ల వారిపాలెం సర్పంచ్ బొనిగల శాంతమ్మ, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు సీత, గ్రామ పశు సంవర్ధక సహాయకులు కిరణ్ పాల్గొన్నారు.

**పామూరులో...**

రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని అధిక దిగుబడుల సాధనకు పొలం పిలుస్తుంది కార్యక్రమం ఉపయోగంగా ఉందని మండల వ్యవసాయాధికారి కె.రాధ స్పష్టం చేశారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని దూబగుంట నుచ్చుపొద గ్రామాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రాధ మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయంలో మెలుకువలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విఏఏలు కళ్యాణ్, అవినాష్, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేద్దాం



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని హొటల్ ఆదిత్యలో కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డాక్టర్ దివి శివరాం అధ్యక్షత వహించి మాట్లాడుతూ రామాయపట్నంలో ఉద్యోగ అవకాశాలు, నింజుల్లో ఉద్యోగ అవకాశాలు, రాళ్లపాడు ప్రాజెక్టు నుండి త్రాగునీరు సాగునీరు, ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు, మందులు, గ్రామాలలో రోడ్లు నిర్మాణం, కందుకూరులో ట్రాఫిక్ సమస్య, రైతులకు ఎరువులు, పురుగులు మందు, విత్తనాలు, బ్యాంకుల నుండి ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు లోన్లు, విద్యార్థులకు, నిరుద్యోగ, యువతకు అందవలసిన సౌకర్యాల గురించి ఈ అభివృద్ధి మండల చర్చిస్తుందని ఈ విషయాలన్నీ మాజీ మంత్రి మహేందర్‌రెడ్డికి, ప్రస్తుతం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి, ఎమ్మెల్సీలు మాధవరావు, శ్రీకాంత్‌కి తెలిపి వారి వారి సహాయ సహకారంతో ముందుకు కదలాలని ప్రతిపాదించగా సభ్యులు అందరూ వారి అభిప్రాయాలను తెలిపి ఏకగ్రీవంగా తీర్మానించండి జరిగింది. అనంతరం పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్య క్షుడిగా డాక్టర్ దివి శివరాం, ఉపాధ్యక్షులుగా షేక్ రఫీ, పాలేటి కోటేశ్వర రావు (పికె), కార్యదర్శిగా నేతి మహేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా బొక్క వెంకటేశ్వర్లు (బీవీ), బి.సురేష్ బాబు, కోశాధికారిగా కాకుమాని మాధవరావు, కమిటీ సభ్యులుగా జానరాజేంద్రబాబు, పులిచెర్ల వెంకట సుబ్బారెడ్డి, ఒకల వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధులుగా రావులకొలు వెంక టేశ్వర్లు (ఆర్‌వి), ముప్పవరపు కిషోర్, శాశ్వత ఆహ్వానితులుగా పోకూరి మాలకొండయ్య, చింతర బోయిన నరేష్, షేక్ హుస్సేన్, రేణుమల అయ్యన్న, పొడపాటి శ్రీనివాసరావు, చేతిరాళ్ల గోపాల్, సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఉప్పు చెరువులో సిమెంట్ రోడ్డు వేయాలి



కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఉప్పు చెరువులో సిమెంట్ రోడ్లు వేయని ప్రాంతాలలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. ఈగలపాటి హైమావతి ఇంటిదగ్గర రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు ఇలాంటివి ఉప్పుచెర్లో చాలా ఉన్నాయి. వెంటనే స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవ తీసుకొని సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టువలసినదిగా ఉప్పు చెరువు ప్రజలు కోరుతున్నారు.

## నేడు కూడా విద్యా సంస్థలకు సెలవు

### జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా




ఒంగోలు, మేజర్‌న్యూస్: అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరించినందున జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, అన్ని యాజమాన్యాలలోని పాఠశాలలు, కాలేజీలకు బుధవారం కూడా సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు కూడా ఇళ్లలో నుంచి బయటకు రావద్దని ఆమె సూచించారు. భారీ వర్షాల వలన ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్థంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధమై ఉన్నట్లు చెప్పారు.

## సమతా వృద్ధాశ్రమంలో మాగుంట జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసిన జనసేన యువత, వృద్ధులకు అన్నదానం





ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనసేన యువత ఆధ్వర్యంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి జన్మదిన వేడుకలను ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. స్థానిక సీతారామపురంలో ఉన్న సమతా వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి మాగుంటకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రాఘవ చంగళశెట్టి, 31వ డివిజన్ అధ్యక్షులు వాసని అంకబాబు, 30వ డివిజన్ అధ్యక్షులు గలగల పవన్, 9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 31వ డివిజన్ ఉపాధ్యక్షులు వాసని అంకబాబు, జనసేన నాయకులు తాళ్లూరి సాయి కుమార్, గణేష్ బెజవాడ, క్రాంతి, మురళి కృష్ణ, శ్రీ సాయి, కుంచాల ప్రకాష్, రాజేష్, కన్న, తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ కళ్యాణ మండపాన్ని నిర్మించే బాధ్యత తీసుకుంటా :డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో వైసిపి నిర్లక్ష్యానికి ప్రత్యేకగా అర్ధాంతరంగా నిలిపివేసిన టీటీడీ కల్యాణ మండపాన్ని త్వరలో నిర్మాణ పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దర్శి నగర పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం వద్ద రామాలయం మాన్య భూమిలో నిర్మాణానికి శిలాఫలకానికి పరిమితం చేసిన ఆ ప్రాంతాన్ని మంగళవారం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పరిశీలించారు. పట్టణ ప్రజలందరికీ అవసరాలు తీర్చే టిటిడి కళ్యాణ మండపం కార్యరూపం దాల్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు గత వైసిపి పాలకులు దాతల వద్ద దాదాపు 50 లక్షల రూపాయలు వసూలు చేసి రెండు కోట్లతో నిర్మాణానికి శిలాఫలకం వేసి నాలుగేళ్లయిన కనీసం గుణాదులు కూడా తీయలేదు అందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సహకారంతో మన జిల్లా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి సహకారంతో టిటిడి కళ్యాణ మండపాన్ని దర్శి ప్రజలకు అందుబాటులోకి తెస్తానని ఇందుకు సంబంధించిన కృషి చేస్తానని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి హామీ ఇచ్చారు. వైసీపీ నేతలు నిర్లక్ష్యానికి ఈ కళ్యాణ మండపం నిలువుటద్దంగా నిలుస్తుంది అన్నారు దాతలు దాతృత్వంతో ఇచ్చిన నిధులకు కూడా విలువలే దని గత ప్రభుత్వ పాలన కేవలం ఇద్వాంసాలకు మాత్రమే నడిచిందని ఆమె విమర్శించారు. తక్షణమే ముఖ్యమంత్రి అదేవిధంగా ఈరోజు మన జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా నియమితులైన ఆనం రామనారాయణ రెడ్డి దేవాదాయ శాఖ మంత్రి ఉండడం కూడా మనకు ఎంతో ఉపయోగపడు తుందని ఆశిస్తున్నాను. మంత్రిని కూడా కలిసి తక్షణమే టిటిడి కళ్యాణ మండప నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, తహసీల్దార్ శ్రవణ్ కుమార్, దర్శి మున్సిపల్ కమీషనర్ మహేష్, ఈఓపీఆర్డీ ఏ.సుధాకరరావు, కౌన్సిలర్ వి.సి. రెడ్డి వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాల్లో ఎమ్మెల్యే ఇంటూరి



గుడ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలో రెండవ రోజు పల్లె పండుగ కార్యక్రమంలో అధికారులు కూటమి నేతలతో కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో రెండవ రోజు మంగళవారం గుడ్లూరు మండలంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద దారకానిపాడు గ్రామంలో 11 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్లు, దప్పలంపాడు గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండుగ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగుతుందని, కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే 15వ ఆర్థిక సంఘం నుంచి పంచాయతీలకు నిధులు విడుదల చేయటం జరిగిందని, గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వంలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని పంచాయతీ వ్యవస్థను నిర్లక్ష్యం చేశారని, కందుకూరు నియోజకవర్గంలో పల్లె పండుగ కార్యక్రమంలో నూతన సీసీ రోడ్ నిర్మాణం కోసం 15 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఏడుపదుల వయసులో కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కష్టపడుతున్నారని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయగల విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.గంగాభవాని, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పంచాయతీరాజ్ డిఇ వెంకటేశ్వరరావు, మండల ఎమ్మార్వో స్వర్ణలత, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు పైడి ప్రసాద్, కాకుమాని కోటేశ్వరరావు గుత్తా మాలకొండయ్య, సోమినేని హరినాథ్, ఉమ్మనేని సుబ్బారావు, చిత్తారి మల్లికార్జున, పువ్వాడి వేణుగోపాల్, జనసేన బిజెపి నాయకులు, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ఎన్‌డిఎ పెద్ద పీట: ఎమ్మెల్యే ఉగ్ర



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎలికా వారి పల్లి నందనవనం గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్క ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే అభివృద్ధిలో ముందుకు దూసుకు వెళ్ళాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు పనిచేసి ప్రతి పేదవాడికి సంక్షేమం అందే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి రెడ్డి ఎంపిటీసీ ఆకు మల్ల నారాయణస్వామిమండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మురహర నరసయ్య, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, దొడ్డి చింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, కుందురు నారాయణరెడ్డి, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కూడలి అరుణా దశరథ, బీసీ సెల్ అధ్యక్షులు కూరాకు బాల నారాయణ యాదవ్, పార్టీ వెంకట నరసయ్య కుందరు బ్రహ్మారెడ్డి, ముక్కు శ్రీనివాసరెడ్డి, ఉంద్రా శీను, వెలికా నరసయ్య, నందనవనం సర్పంచ్ పరిశపోగు కృపారావు, యేసయ్య, కావేటి శేషయ్య, పంచికల రామకృష్ణ, ఆకుపాటి శ్రీను, జనసేన అధ్యక్షులు ఆకుపాటి వెంకట్రావు, యల్నాటి ప్రభుదాస్, యల్నాటి బలరాం, గట్ల కృష్ణారెడ్డి, పెనుమాల బాల చెన్నయ్య, పగడాల శ్రీరాములురెడ్డి, మల్లెల తిరుపతయ్య, బి.కోటిరెడ్డి, మురహరి శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఉత్సవాల్లో కనకదుర్గ అమ్మవారికి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక పూజలు



బల్లికురవ మేజర్‌న్యూస్: మండలంలోని వేమవరం గ్రామంలో మంగళవారం శ్రీ దుర్గామాత ఉత్సవాలకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక తెదేపా నేతలతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దసరా నవరాత్రులు పురస్కరించుకుని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోవడం పుణ్యప్రదం అని,అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సూదనగుంటలో పొలం పిలుస్తుంది



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని సూదనగుంట సచివాలయం పరిధిలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ముందుగా రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఖరీఫ్ 2024 పంట జాబితా వివరాలు వ్యవసాయ అధికారి షేక్ జైనులుద్దీన్ రైతులకు చదివి వినిపించారు. పంట నమోదు జాబితాలో ఎలాంటి పొరపాట్లు ఉన్నట్లయితే రెండు రోజుల్లో సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలిపి సరిచేసుకోవాలన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన సజ్జ మరియు కంది మిరప పంటలకు నష్టం ఏమైనా జరిగినదా అని రైతులను అడిగి తెలుసుకోవడం జరిగింది. సజ్జ ప్రస్తుతం కంకి దశలో ఉన్నది అలానే కొంతమేర కోసి కుప్పలు వేయడం జరిగినది కుప్పలుగా వేసిన కంకుల పైన టార్పలిన్ పట్టలు కప్పడంజరిగింది.గత రెండు రోజులుగా టార్పాలిన్ పట్టలు తీయక పోవడం వలన కంకులు రంగు మారే ప్రమాదం ఉందని రైతులు తెలియజేశారు అలానే పొలంలో ఉన్న కంకులపై బూజు ఏర్పడి రంగు మారడం జరుగుతుందని తెలిపారు. కంది పంటలో నీరు నిలబడితే ఉప్పలం పోయి కందికర్రలు ఎండిపోయే ప్రమాదం ఉందని, నీరు నిలబడకుండా ఎప్పటికప్పుడు నీరు బయటకు వెళ్లగొట్టాలని రైతులకు సూచించారు. మిరప పంటలో నీరు నిలబడినట్లైతే వేరుకుళ్ళు వచ్చే ప్రమాదం ఉన్నందున నీరు నిలబడకుండా బయటకు పంపాలని రైతులకు సూచించారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



కందుకూరు, మేజర్‌న్యూస్: భారతరత్న, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలను కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ సలాం, షేక్ ఖలీల్, షేక్ గౌస్ బాషా, షేక్ నజీర్, షేక్ మాబాషా, రెహమాన్, రూబీ, మున్నా, ఆరిఫ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మినుము పంట రక్షణకు చర్యలు తీసుకోండి ఏఓ రాధ



పామూరు, మేజర్‌న్యూస్: గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మినుము పంటలో అక్కడక్కడ వర్షం నీరు నిలిచి ఉందని ఇలాంటి పరిస్థితుల్లో పంట ను రక్షించుకునేందుకు రైతులు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.రాధ సూచించారు. మెట్ట ప్రాంతాలలో సాగుచేసిన మినుము పంటలను మంగళవారం మండలంలోని గుమ్మలంపాడు గ్రామం లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ రాధ మాట్లాడు తూ మినుము పంటలో నిలిచిన నీటిని బయటకు పంపి ంచాలన్నారు.

## యడవల్లి, గంటవానిపల్లి గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని యడవల్లి, గంటవానిపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ గ్రామాలలో సాగు చేసిన ప్రత్తి, మిరప పంటలను సందర్శించి గత రెండు రోజుల నుండి అకాల వర్షాలకు పంటలలో కాలువల ద్వారా నీటిని తీసివేయాలని తగు సలహాలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపి మండల పార్టీ కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి గుండారెడ్డి. విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ రైతులు, ఏపిసిఎన్ఎఫ్ సిబ్బంది, గ్రామ ఉద్యన సహాయకులు సంధ్యా బాయి పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో రూ.8 లక్షలు పరిహారం - ఒక ఏడాది జైలు శిక్ష

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని గురువాజీపేట గ్రామానికి చెందిన కుమ్మరికుంట ప్రమీల (ఉపాధ్యాయుని) బొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తూము ఆదిరె డ్డి అనే వ్యక్తి నుంచి ఐదు లక్షల పది వేలు అప్పు తీసు కుని దాని తాలుకు ఎనిమిది లక్షల చెక్కు ఇవ్వడం జరి గింది. ఆదిరెడ్డి చెక్కును బ్యాంక్ లో వేయగా బౌన్స్ అయ్యింది. చెక్కు బౌన్స్ కేసుకు సంభందించి నాలుగు సవంత్సరాలు విచారణ జరిగి మంగళవారం కనిగిరి జుడి షియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి కె.భరత్ చంద్ర నిందితురాలు కుమ్మరికుంట ప్రమీలకు ఒక ఏడా ది జైలు శిక్ష, 8 లక్షల రూపాయల పరిహారం విధిస్తూ తీర్పునిచ్చారు.

## ఇద్దరు బైక్ దొంగలు అరెస్ట్

బల్లికురవ, మేజర్‌న్యూస్: మోటర్ బైకుల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసినట్టు బల్లికురవ ఎస్సై జివి చౌదరి తెలిపారు. గత కొంత కాలంగా జల్సాలకు అలవాటు పడ్డ కొత్తూరు గ్రామానికి చెందిన తన్నీరు నరసింహారావు, పల్నాడు జిల్లా బొల్లాపల్లి గ్రామానికి చెందిన గోగు నరసింహారావు కొత్తూరు గ్రామం అరుణగిరి తండాలో ఒకటి, పల్నాడు జిల్లా వినుకొండ టౌన్‌లో ఒకటి మోటర్ సైకిళ్లను దొంగలించినట్లు ఎస్సై చెప్పారు. మంగళవారం మండలం లోని కొప్పెరపాడు గ్రామ సెంటర్ వద్ద వారిని పట్టుకుని వారి వద్ద వున్న రెండు బైకులు స్వాదిన పరుచుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి అద్దంకి కోర్టులో హాజరుపరిచి రెండు వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై జివి చౌదరి తెలిపారు.

## వాగుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయండి: డీఎస్పీ లక్ష్మీనారాయణ

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందువలన మండలం లోని వాగుల వద్ద సిబ్బందిని బందోబస్తు ఏర్పాటు చేసి జాగ్రత్తలు తీసుకోవాలని దర్శి డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ ఎస్ఐ వై.నాగరాజుకు సూచించారు. మంగళవారం డిఎస్పి లక్ష్మీనారాయణ స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న సౌకర్యాల గురించి ఎస్సైను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఎక్కడ ఎక్కడ వాగులు ఉన్నాయి ప్రస్తుతం వాటి పరిస్థితి ఎలా ఉన్నది అనే విషయాలను ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు.

# రాజకీయాల్లో ఓ మహోన్నత శక్తి మాగుంట శ్రీనివాసులు రెడ్డి

- జిల్లా అభివృద్ధిలో మాగుంట కీలకం
- టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా రాజకీయాలలో ఆయన ఒక మహోన్నత వ్యక్తి. విలువలు, మంచి వ్యక్తిత్వం మంచి ప్రజా సంబంధాలు కల్గిన వ్యక్తి జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యక్తి ఎంపీ మాగుంట శ్రీనివాస రెడ్డి అని ప్రకాశం జిల్లా రాజకీయాలలో మాగుంట కుటుంబం గురించి అందరికీ తెలుసని ప్రజాసేవే పరమావధిగా ప్రజల సమస్యల కోసం, ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేసిన వ్యక్తి మాగుంట శ్రీనివాసరెడ్డి అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. యంపిడిఓ కార్యాలయం ప్రాంగణం లో జరిగిన మాగుంట శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అభివృద్ధిలో మాగుంట శ్రీనివాసుల రెడ్డి కుటుంబం చిరస్థాయిగా నిలిచిపోతుందని, కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా ప్రజాభిమానం సంపాదించి, అందరి వాడిగా ఎంపీ మాగుంట మనందరి హృదయాలయాలలో పదిలంగా నిలిచారాని మన దర్శి అభివృద్ధిలో కూడా మన ఎంపీ శ్రీనివాసరెడ్డి సహకారం ఎంతో ఉందని చెప్పాలి. ఇప్పుడు జరుగుతున్న పల్లె పండుగ గ్రామాలలో అభివృద్ధి పండుగకు మన ఎంపీ కృషి కూడా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లెల్లో అభివృద్ధి శోభకు శ్రీకారం చుట్టి పల్లె పండుగకు నాంది పలికారు. ప్రకాశం జిల్లా అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో మాట్లాడి వెనుకబడిన ప్రాంతాల జిల్లాలలో ప్రకాశం జిల్లాను చేర్చడంలో మన ఎంపీ కృషి ఎంతో ఉందని చెప్పాలి. ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి మన దర్శి ప్రాంత అభివృద్ధికి అండగా ఉంటారని ఉంటున్నారని తెలియజేస్తున్నానఅని గొట్టిపాటి లక్ష్మి అన్నారు.. మా గొట్టిపాటి కుటుంబంతో మాగుంట శ్రీనివాసరెడ్డి బంధం విడదీయ రానిదని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు.మా తాతగొట్టిపాటి హనుమంతరావుతో సమకాలీకులుగా ఉన్న శ్రీనివాసుల రెడ్డి నాకెంతో అండగా నిలుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటునిస్తున్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో దర్శి ప్రాంతంలో తనకు ఎంతో సహకరించారని కూడా ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వివరించారు. పెద్దలు శ్రీనివాసుల రెడ్డి మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆ దేవుడు నిండు ఆరోగ్యం ఆయుష్షు ప్రసాదించాలని గొట్టిపాటి లక్ష్మి కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మారెళ్ళ జమ్ములమడక మార్గంలో రాకపోకలు నిలిపివేత



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: తుఫాను కారణంగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని మారెళ్ళ సమీపంలోని ఈదర వాగు రెండు అడుగుల మేర ప్రవహిస్తుంది. ఈదర వాగును తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ, ఎస్ఐ వై.నాగరాజు తమ సిబ్బందితో మంగళవారం పరిశీలించారు. ఈదర వాగు రెండు అడుగుల మేర ప్రవహిం చడంతో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యగా మారెళ్ళ జమ్ములమడక మార్గంలోని గ్రామాలకు వెళ్లే రాకపోకలను నిలిపివేశారు. మండలంలోని ఎక్కడైనా వర్షాలకు వాగులు వంకలు ప్రవహిస్తూ ప్రమాదాలు జరిగే విధంగా ఉంటే తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన 1077 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని తాసిల్దార్ తెలి పారు. మరో రెండు రోజులు వర్షాలు భారీగా కురిసే అవకా శం ఉందని, మట్టి మిద్దెలు, పాత గృహాల్లో ఉండే ప్రజలు సురక్షితమైన ప్రదేశాల్లో ఉండాలని తాసిల్దార్ ఎస్ఐలు ప్రజ లకు తెలియజేశారు. గేదెలు, మేకలు, గొర్రెలు పొలాలకు తోలుకు వెళ్లే పశువుల కాపరులు గొర్రెలు కాపర్లు అప్రమ త్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులు వచ్చే సమ యంలో చెట్ల కిందకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తాసిల్దార్ లక్ష్మీనారాయణ ఎస్సై వై.నాగరాజు హెచ్చరించా రు.

## వెలుగొండయ్యకి ఘన నివాళి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల మండల పరిధిలోని శూధనగుంట్ల గ్రామానికి చెందిన కొటికల దేవయ్య భాగ్యమ్మ కుమారుడు కొటికల వెలుగొండ య్య(39) పది సంవత్సరాల నుండి హైదరాబాదులో ప్రైవేట్ పని చేస్తూ జీవి స్తున్నారు. గత కొద్ది రోజులుగా అనారో గ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని శూధనగుంట్ల పూజారి కొటికల కొండయ్య కనిగిరి నియోజకవర్గం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు కొటికల బాలబదుర్ల, పాపా బత్తిని చెన్నకేశవులు, కొనకనమిట్ల మండలం రిపోర్టర్‌లు పిల్లి బాల నర్సయ్య, పిల్లి కొండయ్య, గొట్టెముక్కల రాజు గొట్టేముక్కల, వినోద్, రాగి పాపయ్య శెట్టి, ఇజ్రాయిల్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు, మృత్యునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# భారీ వర్షాలతో రైతులు ఆందోళన

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో గత మూడు రోజులుగా నిత్యం ఎడతెర పని వర్షపు జల్లులతో వ్యవసాయ పనులు సాగక మండలంలోని రైతులు చాలా ఇబ్బందుల గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి నాట్లు వేసుకునేందుకు భూమిని చదును చేసుకుని దమ్ముతొక్కించి నాట్లు వేసుకునే టైంలో ఈ వర్షం ఎడ తెర పని వర్షపు జల్లులతో వరి నాటేందుకు కూలీలురాకపోవడంతో వరి నాట్లు వేసుకునేందుకు వీలుపడక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. రాష్ట్రమంతా భారీ వర్షాలు కురిసి జలాశయాలకు సమృద్ధిగా నీరు చేరడంతో భూములు సాగు చేసుకునేందుకు ఎంతో వీలు కలిగింది. ఈ తరుణంలో నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని త్రిపురాంతకం మండలంలోని రైతులంతా కనీసం తిండి గింజల కైనా వరి సాగు చేసుకునేందుకు అంతా సిద్ధం చేసుకోగా ఈ వర్షంతో పనులు చేసుకునేందుకు వీలు లేక నానా అవస్థలు అవుతు న్నారు. అదే కాకుండా వాణిజ్య పంటలైన మిరప సాగు చేసుకున్న రైతాంగానికి ఈ వర్షానికి వేసిన మిరప మొక్కలు పడిపోయాయి. దీంతో వేల రూపాయలు పెట్టుబడి పెట్టి మొక్కలు కొని ఎరువులు వేసి అంతా సిద్ధం చేసుకుని మొక్కలు నాటుకున్న తర్వాత ఈ వర్షం కొంత మేలు జరుగుతుందని భావించిన రైతులకు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం వల్ల నష్టం జరిగింది. దీంతో రైతులంతా కొంతమేర నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులచే సాగుచేసిన భూములపై సర్వే చేసి నష్టపోయిన రైతులకు కొంతమేర ఎరువులు పురుగుమందులు సబ్సిడీపై అందజేయాలని మండల రైతులు ప్రభుత్వానికి సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుకు మేలు చేయాలన్న ప్రభుత్వం ఇలాంటి పరిస్థితుల్లో రైతులపై ప్రత్యేక దృష్టి సారించి నష్టపోయిన రైతులకు తగు విధమైన సహాయ సహకారాలు అందించాలని మండల రైతులు ఈ ప్రాంత అధికార పార్టీ నాయకులకు వ్యవసాయ అధికారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళుతుందని పల్లె పండుగతో అభివృద్ధి పరుగులు తీస్తుందని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని జముకుల దిన్నె, సామంతా పూడి, పాపిరెడ్డి పాలెం జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణా ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. గ్రామాలలోని ప్రజల మౌలిక వసతుల కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంద న్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు, గ్రామాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర మంతటా ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలకే రూ 4,500 కోట్లతో 30 వేల పనులకు కూటమి ప్రభుత్వంశ్రీకారం చుట్టిం దన్నారు.4,500 కోట్ల నిధులతో చేపట్టబోతున్న 30 వేల పనులు 8 లక్షల కుటుంబాలకు 100 రోజుల పను లు3 వేల కి.మీ. మేర సిమెంట్ రోడ్ల నిర్మాణం, 500 కి.మీ. మేర బీటీ రోడ్ల నిర్మాణం, 25 వేల గోకులాలు ఏర్పాటు 10 వేల ఎకరాల్లో నీటి సంరక్షణ ట్రెంచ్‌లు అనేక నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్నామ న్నా రు. గత ప్రభుత్వంలో లాగా కాకుండా ఎక్కడైతే సమ స్య ఉందో ఆ సమస్యను గుర్తించిన వెంటనే ఆ సమ స్యకు పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ దశల వారీగా నెరవేరుస్తున్నామన్నారు. మహిళలకు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేస్తామని గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, అభివృద్ధి సంక్షేమం రెండు కల్లుగా పనిచేస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల స్పెషల్ ఆఫీసర్, మెప్మా పీడీ రవికుమార్, యంపిడిఓ కృష్ణ మూర్తి,, అధి కారు లు స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.